సాక్షి 24|7
సూర్యాపేట
ఆదివారం 20-8-2017

## సమస్యల పరిష్కారానికే విద్యుత్ ఫోరమ్

-16లో

కరెంటు వినియోగదారుల సమస్యల పరిష్కారానికే విద్యుత్ ఫోరమ్ ఏర్పాటు చేసినట్లు తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఫైనాన్స్ సభ్యుడు కృష్ణప్రసాద్, వినియోగదారుల ఫోరమ్ సభ్యుడు అనిల్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ పట్టణం లోని ఎలక్ట్రిసిటీ డివిజన్ కార్యాలయంలో శనివారం నిర్వ హించిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో వారు మాట్లాడారు. - హుజూర్‌నగర్



విద్యుత్ ఫోరమ్‌లో పాల్గొన్న అధికారులు

బ్రాహ్మణ సదనం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



## బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి

- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- దురాజ్‌పల్లిలో బ్రాహ్మణ సదనం నిర్మాణ పనులకు శంకుస్థాపన
- 'పేట'లో అవగాహన సదస్సు

బ్రాహ్మణుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం చివ్వెంల మండలం దురాజ్‌పల్లి గ్రామ శివారులో రూ.కోటి వ్యయంతో నిర్మించ నున్న విప్రహిత బ్రాహ్మణ సదనం నిర్మాణానికి బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ కె.వి. రమణాచారితో కలిసి శంకుస్థాపన చేశారు. అనం తరం పేటలో జరిగిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ఏర్పాటు చేసి రూ.100 కోట్ల నిధులను కేటాయించారని పేర్కొన్నారు.

- చివ్వెంల/భానుపురి - వివరాలు 4లో


# ఓడీఎఫ్‌గా..

- గడువులోగా లక్ష్యం పూర్తి చేసేలా సన్నాహాలు
- మరుగుదొడ్ల నిర్మాణ పనుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు
- వచ్చే ఏడాది అక్టోబర్ 2 నాటికి ప్రకటనకు సన్నద్ధం

## జిల్లాను మార్చేందుకు ప్రణాళికలు


**సాక్షి, సూర్యాపేట :** బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా సూర్యాపేటను మార్చేందుకు అధికార యంత్రాంగం నడుంబిగించింది. ఇందులోభాగంగా నత్తనడకన సాగుతున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గడువుకంటే ముందుగానే లక్ష్యం పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. పనుల పర్యవేక్షణకు మండలానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నారు. జిల్లాలో గతంలో నిర్వహించిన సర్వే అనుసరించి 312 పంచాయతీల్లో 2,08,381 గృహాలు ఉన్నాయి. ఇందులో 1,40,699 గృహాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయి. 67,682 గృహాల్లో లేవు. అయితే ప్రస్తుతం మరుగుదొడ్లు లేనివారి సంఖ్య మరింత పెరిగి ఉంటుందని

- మిగతా 2లో ▶






నేటి వీకెండ్ స్పెషల్‌లో..




రైస్‌బౌల్ - 7లో
ఉపాధికి నెలవు - 8,9లో
భరోసా - 10లో

# మళ్లీ మొదటికొచ్చింది..!


- గైనకాలజిస్టు లేక గర్భిణుల ఇబ్బంది
- సూర్యాపేటకు పంపుతున్న సిబ్బంది
- మళ్లీ ప్రైవేట్‌బాట పట్టిన పేదలు
- ఇదీ కోదాడ ప్రభుత్వ వైద్యశాల పరిస్థితి

**కోదాడ :** కోదాడ సర్కారీ వైద్యశాల పరిస్థితి మళ్లీ మొదటి కొచ్చింది. కలెక్టర్ ఎంత చొరవ తీసుకున్నా వైద్యుల కొరత, ఆధిపత్యపోరు, ప్రైవేట్ వైద్యశాల లాబీయింగ్‌తో పాటు ఉన్న ఒక్క మహిళా వైద్యురాలు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడం తో ప్రస్తుతం మహిళలకు కనీస వైద్యసేవలు అందడం లేదు. దీంతో ఇక్కడికి వచ్చినరోగులను సూర్యాపేటకు పంపుతుండడంతో వారి పరిస్థితి ఇప్పుడు ఇబ్బందిగా మారింది.

**నేడు వెలవెల**

కొత్త జిల్లాలు ఏర్పడిన తరువాత కలెక్టర్ కోదాడ ప్రభుత్వ వైద్యశాలపై ప్రత్యేక చొరవ చూపడంతోపాటు మౌలిక వసతులను కల్పించారు. దీంతో

- మిగతా 2లో ▶



కోదాడలోని 30 పడకల వైద్యశాల

రోగులు లేక వెలవెల బోతున్న మహిళల వార్డు





# గ్రామగ్రామాన పశువైద్య సేవలు

- నేటి నుంచి శిబిరాల ఏర్పాటు
- కోదాడ నియోజకవర్గంలో నిర్వహణ
- రానున్న వెటర్నరీ యూనివర్సిటీ విద్యార్థులు

**చిలుకూరు :**

పల్లెల్లో తిరిగి పశువులకు వైద్య సేవలు అందించే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో జాతీయ సేవాపథకంలో భాగంగా ప్రతి ఏటా పశు విశ్వవిద్యాలయాల ఆధ్వర్యంలో శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందిస్తారు. ఈ సారి ఈ కార్యక్రమాన్ని పశువైద్య విశ్వ విద్యాలయం, జిల్లా పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గంలో చేపట్టింది. ఆదివారం చిలుకూరు మండలం బేతవోలులో మొదట పశువైద్య శిబిరం ప్రారంభం కానుంది. ఈ నెల 26వ తేదీ వరకు అన్ని మండలాల్లో వైద్య సేవలు అందునున్నాయి.

**విద్యార్థుల పల్లెబాట**

పల్లెపల్లెన పశువైద్యశిబిరంలో పశువులకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి రాజేంద్రనగర్‌లోని పీ.వీ నరసింహారావు పశువిశ్వ విద్యాలయానికి చెందిన విద్యార్థులు రానున్నారు. ఐదేళ్ల పశువైద్య విద్యా కోర్సులో భాగంగా చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, అధ్యాపక బృందం , పశువైద్యాధికారుల సమక్షంలో వైద్యసేవలు చేయనున్నారు. ఇందులో భాగంగా విశ్వ విద్యాలయం నుంచి 75 మంది పశువైద్య విద్యార్థులు, 25 మంది ఆచార్యులు, 25 మంది సిబ్బంది మొత్తం 125మంది బృందం ఈ వారం రోజుల పాటు కోదాడ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో తిరుగుతారు.

**రైతులు వినియోగించుకోవాలి**



గ్రామాల్లో రైతులు ఈ పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి. ఈ శిబిరాల వల్ల పశువులకు మెరుగైన వైద్యం అందుతుంది. దీర్ఘకాలిక వ్యాధులు పరిష్కారం అవుతాయి. పశువుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఈ శిబిరాలు నిర్వహిస్తున్నారు.

– పెంటయ్య, పశువైద్యాధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

**షెడ్యూల్ ఇదీ..**

చిలుకూరు మండలం బేతవోలు, జెర్రిపోతులగూడెం, ఆచార్యులగూడెం, చెన్నారిగూడెం, పోలేనిగూడెం గ్రామాల్లో ఆదివారం పశువైద్య శిబిరాలు నిర్వహిస్తారు. 21 సీతారాంపురం, పాలెఅన్నారం, దూదియాతండా, సీత్లాతండా, 22న కోదాడ మండలంలో గుడిబండ, కాపుగల్లు, తొగర్రాయి, గణపవరం, 23న అనంతగిరి మండలం అనంతగిరి, అమీ నాబాద్, తమ్మరబండపాలెం, గోండ్రియాలు, 24న మునగాల మండలం మునగాల, రేపాల, నరసింహాపురం, గణపవరం, 25న నడిగూడెం మండలం రామాపురం, రత్నవరం, వల్లభాపురం, తెల్లబల్లి, 26న చిలుకూరు, రామచంద్రానగర్, రామాపురం, కొండాపురం, ఆర్లెగూడెం గ్రామాల్లో నిర్వహించనున్నారు. రోజూ ఉదయం 7:30 గంటలకు పశువైద్య శిబిరం ప్రారంభమవుతుంది.

## గౌరవ వేతనం మంజూరు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న అక్తర్

**హుజూర్‌నగర్ :** మజీదుల్లో పనిచేసే ఇమామ్, మౌజన్‌లకు ప్రభుత్వం వెంటనే గౌరవ వేతనం మంజూరు చేయాలని సబ్‌ప్లాన్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.అక్తర్ డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా జరిగిన ఇమామ్, మౌజన్‌ల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతినెలా గౌరవవేతనం ఇస్తామని ప్రకటించి నేటి వరకు ఒక్క రూపాయి కూడా అందజేయకపోవడం దారుణమన్నారు. ఆర్థిక ఇబ్బందులతో సత మతమవుతున్నందున వారిని ఆదుకోవాలన్నారు.

## అండర్-19 అథ్లెటిక్స్ సెలక్షన్స్ వాయిదా

**సూర్యాపేటటౌన్ :** సూర్యాపేట జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ –19 అథ్లెటిక్స్ సెలక్షన్స్ ఆదివారం నిర్వహించాల్సి ఉండగా భారీ వర్షాల కారణంగా వాయిదా వేసినట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కన్వీనర్, డీఈఈవో ఆర్.రవి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి భాస్కర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక జరిగే తేదీని తర్వాత ప్రకటిస్తామని పేర్కొన్నారు.

## టీమాస్ సమావేశాన్ని జయప్రదం చేయండి

**నేరేడుచర్ల :**

ఈ నెల 20న సూర్యాపేట పబ్లిక్ క్లబ్ ఆవరణలో నిర్వహించే టీ మాస్ సమావేశాన్ని జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ సమావేశానికి జిల్లాలోని మేధావులు, సామాజిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో చిత్రం విశ్వనాథం, వెంకటేశ్వర్లు, వాసా యలమంద, గుర్రం ఏసు, కోమ్ము భిక్షం, ఎడ్ల సైదులు, వెంకటేశ్వర్లు, ప్రతాప్, రాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ నిర్మిస్తాం

- బీసీలు, దళితులు, మైనార్టీలను ఏకం చేస్తాం
- మోదీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు
- రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, ఎమ్మెల్సీ రామచంద్రరావు

**యాదగిరిగుట్ట :** తెలంగాణ రాష్ట్రంలో 2019లో జరిగే ఎన్నికల్లో దళితులను, బీసీలను, మైనార్టీలను ఏకం చేసి, ప్రజాస్వామ్య, సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం కృషి చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. యాదగిరిగుట్ట పట్ట ణంలోని యాదగిరి గార్డెన్‌లో శనివారం నిర్వహిం చిన ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ పాలన లో దళితులపై దాడులు పెరిగిపోయాయని ఆరో పించారు. తెలంగాణ రాష్ట్రానికి మొదటి సీఎం దళితుడే నని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామనని చెప్పిన కేసీఆర్.. మాట తప్పారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించకుండా సమైక్య రాష్ట్రంలో చట్టబద్ధత కల్పిస్తే నేటికీ కార్యరూపం దాల్చకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం వినూత్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే టీఆర్ఎస్ సర్కార్ వాటి అమలులో చిత్తశుద్ధితో వ్యవహరించకుండా దాటవేస్తుందని దుయ్యబట్టారు. మోదీ ప్రభుత్వం అంబేద్కర్ జీవిత ఘట్టాలతో కూడిన‌అంశాలను పరిగణలోకి తీసుకొని పంచతీర్థ పేరుతో భావితరాలకు స్ఫూర్తినిచ్చేలా ఆ ప్రాంతాలను తీర్చిదిద్దుతుందని వెల్లడించారు. పేద కుటుంబంలో జన్మించిన రామ్‌నాథ్‌కోవింద్‌ను రాష్ట్రపతిని చేసిన చరిత్ర బీజేపీకే దక్కుతుందన్నారు. ఎమ్మెల్సీ రామచందర్‌రావు, సంఘటన కార్యదర్శి మంత్రి శ్రీనివాస్, ఎస్సీ మో ర్చా రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్ మాట్లాడుతూ.. ద ళితులను ఓటు బ్యాంకుగా చూసే సంస్కృతి కాంగ్రెస్, టీఆర్ఎస్‌ల‌ది అన్నారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చింత సాంబమూర్తి మాట్లాడు తూ 2019లో తెలంగాణలో జరిగే ఎన్నికల్లో గెలు పే లక్ష్యంగా పని చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.సమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోసుపల్లి ప్రతాప్, మాజీ మంత్రి పుష్పలీల, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్, ఉపాధ్యక్షుడు రాములు నరేందర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దర్శనం నాగేశ్వర్‌రావు, జిల్లా ఇన్‌చార్జి కంబ్బాలపల్లి లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు రావుల సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కురాం పరమేశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతిరి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బొనగిరి శ్యాంకుమార్, మండల అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్, జిల్లా నాయకులు పడిగెల ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి రాయగిరి రాజు, జిల్లా ఎకనామిక్ సెల్ కన్వీనర్ లెంకలపల్లి శ్రీనివాస్, గణేష్, గుండ్లపల్లి భిక్షపతి, బీజేవైఎం మం డల అధ్యక్షుడు చిత్తర్ల కృష్ణలతో పాటు 31 జిల్లాలకు చెందిన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్

# ఓడీఎఫ్‌గా..

▶ మొదటి పేజీ తరువాయి

అంచనా. దీనిని గుర్తించేందుకు డీఆర్‌డీఏ త్వరలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించి గ్రామాల్లో సర్వే నిర్వహించనుంది. స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాల సహాయంతో సర్వే నిర్వహించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సర్వే ద్వారా జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని గృహాల సంఖ్యపై మరింత స్పష్టత వస్తుంది. సర్వే వివరాల ఆధారంగా భవిష్యత్‌లో మరిన్ని వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు మంజూరులు ఇచ్చేలా అధికారులు సన్నద్ధం అవుతున్నారు.

**నిధులు ఇలా..**

ఒక్క మరుగుదొడ్డి నిర్మించుకోవటానికి లబ్ధిదారునికి రూ.12వేలు ఇస్తారు. మరుగుదొడ్డి నిర్మాణం పనులు ఆరంభించిన సమయంలో రూ.6 వేలు, మరుగుదొడ్డి నిర్మాణం పనులు పూర్తయ్యాక మరో రూ.6వేలు లబ్ధిదారునికి అందజేయటం జరుగుతుంది.

**ప్రత్యేక ప్రణాళికతో..**

జిల్లాలో 67,682 గృహాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉంది. కాగా గత ఏడాది 14 మండలాల్లో 24,597 వ్యక్తిగత మరుగుదొడ్లను మంజూరు చేశారు. వీటిలో ఇప్పటి వరకు 12,295 మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఇంకా 12,302 మరుగుదొడ్ల నిర్మాణం పనులు పూర్తి కావాల్సి ఉంది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పనులు నత్తనడకన సాగడంపై కలెక్టర్ సురేంద్ర మోహన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు అధికారులతో సమీక్ష సమావేశం కూడా ఏర్పాటు చేశారు. మరుగుదొడ్లు త్వరగా పూర్తయ్యేలా పర్యవేక్షణ చేసేందుకు మండలానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నారు. వచ్చే ఏడాది అక్టోబర్ 2 నాటికి ఓడీఎఫ్ ప్రకటన చేసేలా జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణం పనులు వేగవంతంచేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ ఆదేశాలతో డీఆర్‌డీఏ, స్వచ్ఛ భారత్ మిషన్ అధికారులు పెద్ద ఎత్తున ఒకేమారు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

**జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణ పనుల అమలు తీరు ఇలా...**

| మండలం పేరు | మంజూరు | పూర్తి అయినవి |
|---|---|---|
| ఆత్మకూరు(ఎస్) | 5557 | 3301 |
| చిలుకూరు | 78 | 1 |
| చివ్వెంల | 5928 | 3159 |
| హుజూర్‌నగర్ | 226 | 223 |
| జాజిరెడ్డిగూడెం | 154 | 75 |
| కోదాడ | 19 | 18 |
| మోతె | 1035 | 302 |
| నడిగూడెం | 293 | 9 |
| నేరేడుచర్ల | 158 | 2 |
| నూతన్‌కల్ | 223 | 42 |
| పెన్‌పహాడ్ | 5092 | 2333 |
| సూర్యాపేట | 5441 | 2768 |
| తిరుమలగిరి | 240 | 61 |
| తుంగతుర్తి | 153 | 1 |
| మొత్తం | 24,597 | 12,295 |

# మళ్లీ మొదటికొచ్చింది..!

▶ మొదటి పేజీ తరువాయి

వైద్యశాలకు రోగుల సంఖ్య క్రమంగా పెరిగింది. ప్రసవాల సంఖ్య కూడా క్రమంగా పెరిగింది. నెలకు వంద నుంచి 120 వరకు ప్రసవాలు జరిగేవి. కేసీఆర్ కిట్ పథకం మొదలు పెట్టిన తరువాత మహిళల సంఖ్య విపరీతంగా పెరిగింది. దీంతో రోగులు, వారి బంధువులతో కోదాడ వైద్యశాల కలకలలాడింది.

**ఒకరి తరువాత మరొకరు...**

కోదాడ వైద్యశాలలో ఇద్దరు గైనకాలజిస్టులు ఉండగా ఒకరు వైద్యశాలలో మత్తు డాక్టర్ విషయంలో జరిగిన గొడవతో తాను పనిచెయ్యలేనని వెళ్లిపోయారు. మరొకరు ఇటీవల దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. దీంతో వైద్యశాలకు వచ్చే గర్భిణులను పరీక్షించేవారు కరువయ్యారు. అత్యవసర చికిత్స కోసం వచ్చేవారు వైద్యులు అందుబాటులో లేక పోవడంతో మళ్లీ ప్రైవేట్ వైద్యశాలకు వెళుతున్నారు. కొందరిని డెలివరీ కోసం సూర్యాపేటకు పంపుతుండడంతో అక్కడికి వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు.

**త్వరలోనే నియమిస్తాం**

కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో మహిళా వైద్యులు లేక ఇబ్బంది జరుగుతున్న విషయం మా దృష్టికి వచ్చింది. త్వరలోనే కొత్త వైద్యురాలిని నియమిస్తాం.

– సురేంద్రమోహన్, కలెక్టర్

# అనుమానంతోనే హత్య

- తన భార్యతో సఖ్యతగా ఉంటున్నాడనే నెపంతో ఘాతుకం
- వీడిన యువకుడి హత్య కేసు మిస్టరీ
- ఇద్దరు నిందితుల అరెస్ట్

మర్రిగూడ:

అనుమానం పెనుభూతమైంది.. స్నేహం ముసుగులో తన భార్యతో సఖ్యతగా మెలుగుతున్నాడన్న అనుమానంతోనే స్నేహితుడే ఘాతుకానికి ఒడిగట్టాడని పోలీసుల విచారణలో తేలింది. నాంపల్లి మండలంలో ఇటీవల చోటు చేసుకున్న హత్యోదంతాన్ని పోలీసులు ఛేదించారు. శనివారం నాంపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ బాలగంగిరెడ్డి అరెస్ట్ చేసిన నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టి కేసు వివరాలు వెల్లడించారు.



వివరాలు వెల్లడిస్తున్న సీఐ బాలగంగిరెడ్డి(ఇన్‌సెట్‌లో) గొడ్డలి

మర్రిగూడ మండలం ముస్టిపల్లి గ్రామానికి చెందిన ముస్టిపల్లి శ్రీనుకు ఆరేళ్ల క్రితం మర్రిగూడ మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన అలివేలుతో వివాహం జరిగింది. ఇదే గ్రామానికి చెందిన మునిమాలపు మహేందర్‌రెడ్డి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు.ముస్టిపల్లి శ్రీను అత్తగారు ఊరు శివన్నగూడ కావడంతో ఈ గ్రామానికి వచ్చి పోయే సందర్భంలో ఆటోడ్రైవర్ మహేందర్‌రెడ్డితో స్నేహం ఏర్పడింది.

**ఎలాగైనా అంతమొందించాలని..**

స్నేహం ముసుగులో తన భార్యతోనే మహేందర్‌రెడ్డి వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడని శ్రీను అనుమానించాడు. దీంతో అతడిని ఎలాగైనా అంతమొందించాలని నిర్ణయించుకున్నాడు. కాసేపటికే మహేందర్‌రెడ్డికి ఫోన్ చేసి తాను వచ్చే వరకు లేట్ అవుతుందని ఇంట్లోనే పడుకోమని నమ్మబలికాడు. అయితే 11 గంటల తర్వాత మహేందర్‌రెడ్డి నిద్రలోకి జారుకున్న తర్వాత శ్రీను ఇంటికి వచ్చాడు. పక్కనే ఉన్న గొడ్డలితో మహేందర్‌రెడ్డిని విచక్షణారహితంగా నరికి చంపాడు.

**నిద్రలో ఉండగా..**

మహేందర్‌రెడ్డి ఈనెల12 మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామం నుంచి కొండమల్లేపల్లికి ఆటో కిరాయికి పోయాడు. అనంతరం కొండమల్లేపల్లి నుంచి వస్తూ ముస్టిపల్లి గ్రామానికి రాగానే శ్రీనుకు ఫోన్ చేశాడు. ఇద్దరూ కలిసి శ్రీను ఇంటి వద్దనే మద్యం సేవించారు. అయితే శ్రీను ఒక్కడే సమీపంలో జరుగుతున్న ఓ శుభకార్యానికి వెళ్లాడు. ఆ సమయంలో మహేందర్‌రెడ్డి ఇంట్లోనే ఉన్నాడు. కాగా శ్రీను ఫంక్షన్ నుంచి ఇంటికి రాక ఆ సమయంలో మహేందర్‌రెడ్డి అతడి భార్యతో సఖ్యతగా మెలుగుతున్న దృశ్యాన్ని చూసి తట్టుకోలేకపోయాడు. వెంటనే వారి కంట పడకుండా అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

**భయ టపడుతుందని..**

మహేందర్‌రెడ్డి మృతిచెందిన అనంతరం శ్రీనుకు మృతదేహాన్నిఏం చేయాలి ? ఎక్కడా వేయాలి ? తెలియక పోవడంతో తన స్నేహితుడైన బుషిపాక వెంకటయ్యను సంప్రదించాడు.తన ఇంటి వద్ద పని ఉందంటూ తీసుకువచ్చాడు. మంచంపై మృతదేహం ఉండే వరకు వెంకటయ్య తిరిగి పోతుడుంగా శ్రీను అతడిని బతిమిలాడాడు. అనంతరం ఇద్దరూ కలిసి మృతదేహాన్ని మహేందర్‌రెడ్డి ఆటోలోనే తీసుకువచ్చి నాంపల్లి మండలం తుంగపహాడ్ వద్ద పడవేసి పోయారు.ఆ గ్రామ వీఆర్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరిపారు.

**సర్పంచ్ ద్వారా..**

మహేందర్‌రెడ్డి ఆటో కిరాయికి వచ్చి ఎక్కడి నుంచి ఎక్కడికి పోయారు అనే కోణంలో పోలీసులు ఫోన్ కాల్స్‌లిస్ట్‌ను ఆరా తీశారు. చివరి సారి శ్రీనుకు ఫోన్ రావడంతో అతడిని అనుమానించారు. అతడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయగా చివరికి శనివారం ముస్టిపల్లి గ్రామ సర్పంచ్ ద్వార పోలీసులకు లొంగిపోయారని సీఐ వివరించారు. నిందితులను దేవరకొండ కోర్టులో హాజరుపర్చనున్నట్టు తెలిపారు. సమావేశంలో ఎస్‌ఐ యాలాద్రి, ఏఎస్‌ఐ పీ.దీవంతరావు. సిబ్బంది రవి, శ్రీనువాసరాజు, సత్యానారాయణరెడ్డి ఉన్నారు.

## చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి



**మిర్యాలగూడ రూరల్ :** అనారోగ్య కారణాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుర్తుతెలియని వృద్ధుడు మృతిచెందాడు. వివరాలు.. మండలం పరిధిలోని వెంకటాద్రిపాలెం శివారు టీక్యాతండా ఎఫ్‌సీఐ గోదామ్ మధ్య శనివారం అపస్మారక స్థితిలో వృద్ధుడు పడి ఉండగా స్థానికులు గమనించారు. వారు 108 వాహనానికి ఫోన్ చేసి అతడిని మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడని రూరల్ ఎస్సై కుంట శ్రీకాంత్ తెలిపారు.

## విద్యుదాఘాతంతో మహిళ..

**తుంగతుర్తి:** విద్యుదాఘాతంతో ఓ మహిళ చెందింది. ఈ ఘటన బండరామారంలో శనివారం చోటు చేసుకుంది.



మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

పోలీసులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం....మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన జటంగి ఉప్పలమ్మ(45) రోజువారీ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ బావి వద్దకు వెళ్లింది. వ్యవసాయపనులు చేస్తున్న క్రమంలో ఆమెకు దాహం వేయగా బోరుమోటరు వద్ద మంచినీళ్లు తాగడానికి వెళ్లి బోరు పైపును పట్టుకుంది. ఆ పైపునకు విద్యుత్ సరఫరా కావడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడిక్కడే మృతి చెందింది. మృతిరాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తుంగతుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## న్యాయం చేయాలని మృతదేహంతో ఆందోళన



సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న మృతురాలి బంధువులు

**చివ్వెంల (సూర్యాపేట) :** మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలంటూ బంధువులు ఆందోళన చేశారు. ఈ సంఘటన మండలలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామ శివారులోని 420 కేవీ సబ్‌స్టేషన్ ఎదుట శనివారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మండల కేంద్రంలో సబస్‌స్టేషన్‌కు సంబంధించిన టాటా సుమో వాహనం ఢీకొనడంతో స్థానికురాలు ఇరిగి ప్రశాంతి మృతి చెందింది. దీంతో మృతురాలి బంధువులు డ్రైవర్‌పై చర్యలు తీసుకుని చనిపోయిన మహిళ కుటుంబానికి తగిన న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. అదే వాహనంలో మృతదేహాన్ని ఉంచి సుమారు గంట సేపు ఆందోళన చేశారు. ఈ క్రమంలో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని సంబంధిత వాహన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని తగిన న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కనుకుంట్ల వెంకన్న, నవిలే లింగరాజు, పాకల మధుసూదన్, నాగరాజు, వెంకన్న, రాము, ఉపేందర్, రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**కొండమల్లేపల్లి :** మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పాత ఊరులో నివాసం ఉంటున్న జాగటి చంద్రమౌళి(28)కి చందంపేట మండలానికి చెందిన సునితతో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. ఈ క్రమంలో తరచూ భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే శుక్రవారం సైతం దంపతుల మధ్య తగువు జరిగింది. దీంతో భార్య తన పుట్టింటికి వెళ్లడంతో మనస్తాపానికి గురైన చంద్రమౌళి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# విజిలెన్స్ అధికారుల దాడులు

- 19 సబ్సిడీ, 6 చిన్న సిలిండర్ల పట్టివేత
- 4 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం
- ఇద్దరిపై 6ఏ కేసు



స్వాధీనం చేసుకున్న సిలిండర్లు

**చౌటుప్పల్ :** మండలంలోని లక్కారం గ్రామంలో సివిల్‌సప్లయ్ విజిలెన్స్ అధికారులు శనివారం పెద్ద ఎత్తున సబ్సిడీ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అక్రమ పద్ధతుల్లో సబ్సిడీ సిలిండర్లను అమ్ముతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న అధికారులు ఆకస్మికంగా దాడులు చేశారు. అందులో భాగంగా గ్రామంలోని అండర్‌పాస్ సమీపంలో ఉన్న సూరిశెట్టి శ్రీధర్ ఇంట్లో దాడులు చేయగా 17 సిలిండర్లు లభించాయి. వీటి నుంచి ఇతర చిన్న సిలిండర్లల్లో నింపి అధిక ధరలకు అమ్ముతున్నాడు. సబ్సిడీ సిలిండర్లతోపాటు ఇతని వద్ద చిన్న సిలిండర్లు, పంపింగ్ మిషన్ స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా సమీపంలో ఉన్న దాచేపల్లి రఘురాములు ఇంట్లో సోదాలు చేయగా 2 సబ్సిడీ సిలిండర్లు, 6 చిన్న సిలిండర్లు లభించాయి. అదేవిధంగా 4 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరిపై 6ఏ కింద కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో విజిలెన్స్ సీఐ చరమందరాజు, ఎస్‌ఐ గౌస్, డీటీ ఆంజనేయులు, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ





వివరాలు సేకరిస్తున్న క్లూస్ టీం

**చిట్యాల:** గుర్తుతెలియని వ్యక్తులు తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన చిట్యాల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర హిల్ కాలనీలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీలోని పి.జోసఫ్ శుక్రవారం నల్లగొండలోని తన బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యానికి ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో కలిసి వెళ్లారు. తిరిగి శనివారం ఉదయం తన ఇంటికి రాగానే తాళం విరగొట్టి ఉంది. అనంతరం ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలో ఉంచిన బంగారు చెవి కమ్మలు, యాభై తులాల విలువ గల మూడు జతల వెండి పట్టీలు కనిపించలేదు. రూ.40 వేల నగదు కూడా కనిపించకపోవడంతో చోరీ జరిగిందని భావించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్లూస్ టీం వచ్చి ఆధారాలు సేకరించారు.

**మర్యాలలో..**

**బొమ్మలరామారం :** మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన ప్యారారం కృష్ణ శుక్రవారం తన కుటుంబ సభ్యులతో ఊరికి వెళ్లాడు.తిరిగి శనివారం ఉదయం ఇంటికి రాగా తలుపులు తీసి ఉన్నాయి. బీరువా తెలిచి చిందర వందరగా ఉండడంతో తన ఇంట్లో చోరి జరిగిందని గమనించాడు.55 వేల నగదు, 10 గ్రాముల బంగారు ఆభరణాలు, 20 తులాల కాళ్ల కడియాలు చోరీకి గురైనట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఎస్‌ఐ వెంకటేష్ తన సిబ్బందితో సంఘటన స్థలాన్ని చేరుకొని చోరీ జరిగిన తీరును పరిశీలించాడు. క్లూస్ టీం సబ్బంది, డాగ్ స్కాడ్‌తో పలు ప్రదేశాల్లో తిరిగి వివరాలు సేకరించారు.

## వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవులు, పశ్చిమ తీరప్రాంతాలు, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్థాన్, మధ్య, తూర్పు భారతదేశంలోని ఇతరప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

### నల్లగొండ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
28.6°/23.4°

### జాతీయం

| నగరం | గరిష్ట | కనిష్ట |
|---|---|---|
| ఢిల్లీ | 29.6 | 26.0 |
| కోల్‌కతా | 32.7 | 27.2 |
| బెంగళూరు | 28.6 | 20.3 |
| ముంబై | 27.8 | 25.6 |
| చెన్నై | 34.3 | 24.6 |

### పట్టణ వాతావరణం

| పట్టణం/జిల్లా | గరిష్ట/ కనిష్ట | పట్టణం/జిల్లా | గరిష్ట/ కనిష్ట |
|---|---|---|---|
| నెల్లూరు | 34.6/28.0 | కర్నూలు | 29.1/23.2 |
| చిత్తూరు | 34.4/26.2 | నల్లగొండ | 28.6/23.4 |
| తిరుపతి | 34.4/26.2 | గుంటూరు | 28.2/24.0 |
| అనంతపురం | 33.8/24.7 | కాకినాడ | 27.5/24.7 |
| శ్రీకాకుళం | 32.5/25.5 | ఖమ్మం | 27.0/19.4 |
| విజయనగరం | 32.5/25.5 | కరీంనగర్ | 26.2/23.3 |
| కడప | 31.2/24.5 | వరంగల్ | 26.1/24.0 |
| ఒంగోలు | 29.8/24.9 | నిజామాబాద్ | 26.0/23.5 |
| ఏలూరు | 29.8/24.6 | మహబూబ్‌నగర్ | 26.0/22.5 |
| రాజమండ్రి | 29.8/24.6 | ఆదిలాబాద్ | 26.0/21.3 |
| తాడేపల్లిగూడెం | 29.8/24.6 | హైదరాబాద్ | 25.7/21.9 |
| విశాఖపట్నం | 29.3/26.0 | రంగారెడ్డి | 25.7/21.1 |
| విజయవాడ | 29.1/24.1 | మెదక్ | 25.4/21.5 |

## బుల్లితెర


www.sakshi.com

### SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 భవిత
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
రా.07.30 స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్

### టీవీలో ఈరోజు సినిమాలు




**జెమిని మూవీస్**
ఉ.07.00 మాధవయ్యగారి మనవడు
ఉ.09.30 సరోజ
మ.12.00 మేడమ్
సా.06.00 విజయేంద్ర వర్మ
రా.09.00 లంకేశ్వరి




**మూవీస్ నౌ**
ఉ.08.30 సిండ్రెల్లా
ఉ.10.35 టాయ్ స్టోరీ
మ.03.05 బిగ్ హీరో 6
సా.07.15 మోడరన్ టైమ్స్
రా.09.00 యాంట్-మ్యాన్




**హెచ్‌బీవో**
ఉ.06.00 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.09.49 కుంగ్‌ఫు పాండా
మ.01.21 13 అవర్స్
సా.06.17 ద డార్క్ నైట్
రా.09.00 పాన్




**స్టార్ మూవీస్**
ఉ.06.15 బ్యాటిల్ ఎర్త్
ఉ.09.45 ద ఇంక్రెడిబుల్స్
మ.01.57 మేజ్ రన్నర్
సా.04.36 హోమ్ అలోన్ 3
సా.06.51 కుంగ్‌ఫు హ్యాసిల్



**మా మూవీస్**
ఉ.07.00 బిగ్‌బాస్ మారథాన్
మ.12.00 రాజుగారి గది
మ.03.00 ప్రేమిస్తే
సా.05.00 యమదొంగ
రా.10.30 తీన్‌మార్



**జీ సినిమా**
ఉ.07.59 ఫైటర్ నం.1
ఉ.10.21 ఏ ఫ్లయింగ్ జాట్
మ.01.37 హమ్ ఆప్‌కే హై కౌన్
సా.06.05 ఎంటర్‌టైన్‌మెంట్
రా.09.00 సింగ్ ఈజ్ బ్లింగ్

## తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వెళ్లింది.

**సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :**

**గదుల వివరాలు:**

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



## యాదాద్రి సమాచారం

- ఉదయం 3 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 3 గంటల నుంచి 3 : 30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 3 : 30 గంటల నుంచి 4 : 00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 4 : 00 గంటల నుంచి 5 : 00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 5 : 00 గంటల నుంచి 6 : 15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 6 :15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12 : 00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12 : 30 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7 : 00 గంటల నుంచి రాత్రి 8 :15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8 :15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు,
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ద్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు** : ఉదయం 8 : 30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం, 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



# బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి

## మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి




మాట్లాడుతున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

**చివ్వెంల(సూర్యాపేట) :** బ్రాహ్మణుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్‌పల్లి గ్రామ శివారులో రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న విప్రహిత బ్రాహ్మణ సదనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్రస్థాయిలో హైదరాబాద్ తర్వాత సూర్యాపేటలో బ్రాహ్మణ సదనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందులో శాశ్వత కల్యాణ మండపం, హాస్టల్, పీఠాధిపతులు వచ్చినప్పుడు ప్రవచనాలు చేసుకునేందుకు ప్రత్యేక మందిరాలు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి ఎకరం స్థలం విరాళంగా ఇచ్చిన దాత డాక్టర్ ఎ.రామయ్య దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కె.వి.రమణాచారి, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ పురాణం సతీష్, కలెక్టర్ కె.సురేంద్రమోహన్ పాల్గొన్నారు.

**అన్నివర్గాలను ఆదరిస్తున్న ప్రభుత్వం**

**భానుపురి(సూర్యాపేట) :** తెలంగాణలోని అన్నివర్గాల సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని సూర్యాపేట ఫంక్షన్ హాల్‌లో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ కేవీ.రమణాచారి అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనే 2003లో జరిగిన గోదావరి పుష్కరాల్లో తెలంగాణ బ్రాహ్మణులకు, ఆలయాల పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చూపిన వివక్షతను కేసీఆర్ గుర్తించారన్నారు. బ్రాహ్మణులంటే ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విశిష్ట గౌరవం ఉందని, అందులోభాగంగానే బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ఏర్పాటు చేసి రూ.100 కోట్ల నిధులను కేటాయించారన్నారు. బ్రాహ్మణ కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సంకల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ సురేంద్రమోహన్, మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, మార్కెట్ కమిటీ చైర్మన్ వై.వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు సభ్యులు అష్టకాల రాంమోహన్, చకిలం అనిల్‌కుమార్, గోపాల్‌శర్మ, బి.శేషగిరిరావు, సుమలతశర్మ, సువర్ణసులోచన, ఎం.వెంకటరమణశర్మ, చీఫ్ ఇంజనీర్ విశ్వనాథం, సీఈవో చంద్రమోహన్, ఆర్డీఓ మోహన్‌రావు పాల్గొన్నారు.

# తెలంగాణ ..బహుజనవర్గాలకు స్వర్ణయుగం



వసతిగృహంలో భోజనాన్ని పరిశీలిస్తున్న గౌరీశంకర్

**కోదాడ:** బహుజన వర్గాలకు తెలంగాణ రాష్ట్రం స్వర్ణయుగం లాంటిదని బీసీ కమిషన్ రాష్ట్ర సభ్యుడు జూలూరి గౌరీశంకర్ అన్నారు. శనివారం కోదాడలోని బీసీ బాలికల హాస్టల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న 52 శాతం బీసీ కులాల అభివృద్ధికి అనేక పథకాలను ప్రవేశపెట్టేందుకు, వారి జీవన స్థితిగతులు మార్చేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక కసరత్తు ప్రారంభించారని తెలిపారు. దానిలో భాగంగానే రాష్ట్ర వ్యాప్త పర్యటనలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 85 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు ఆయన తెలిపారు.అదే విధంగా ముస్లిం రిజర్వేషన్‌ను 12 శాతం, ఎస్సీ రిజర్వేషన్‌ను 18 నుంచి 19కి, ఎస్టీ రిజర్వేషన్‌ను 8నుంచి 10 శాతం పెంచేందుకు సీఎం ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 113 బీసీ కులాల్లో 10 లోపు మాత్రమే బలంగా ఉన్నట్లు మిగిలిన కులాలను కూడా అభివృద్ధి చేసేందుకే బీసీ కమిషన్‌ను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.

**విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి**

అంతకు ముందు ఆయన బీసీ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు కేవలం చదుకే పరిమితం కాకుండా సమాజంపై అవగాహన పెంచుకోవాలని, ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థం కాకపోతే తిరిగి అడగాలని, సమాజంలో జరిగే అవినీతి, అన్యాయలపై ప్రశ్నించే తత్త్వం అలవార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి పి.నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ సీహెచ్.మాధవరెడ్డి, వార్డె జీజ్చ్ శ్రీనివాసరెడ్డి, అనంతరామయ్య, డాక్టర్ బ్రహ్మం, వెలిశాల రాణాప్రతాప్ పాల్గొన్నారు.



| చికెన్ (సుగుణ) | స్కిన్ | స్కిన్‌లెస్ |
|---|---|---|
| | 131 | 152 |

## భవిష్యం

**మేషం:** పరిస్థితులు అనుకూలించవు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొంత ఇబ్బందికరంగా ఉంటుంది. దూరప్రయాణాలు.

**వృషభం:** రాబడి ఆశాజనకమే. కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. మీ అంచనాలు నిజమవుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వ్యాపారాలు ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.



**మిథునం:** ఆకస్మిక ప్రయాణాలు. కొత్తగా అప్పులు చేస్తారు. కష్టపడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్య సూచనలు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం.

**కర్కాటకం:** ఉద్యోగాలు, వ్యాపారాలు లక్ష్యాలు సాధిస్తారు. గృహ, వాహనయోగాలు. కుటుంబంలో నూతనోత్సాహం. కళాకారులకు అనుకోని అవకాశాలు. దేవాలయాల సందర్శనం.

**సింహం:** ఆదాయం అంతగా కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. కుటుంబ సమస్యలు. వ్యాపార, ఉద్యోగాల్లో ఇబ్బందులెదురవుతాయి. అనుకోని ప్రయాణాలు.

**కన్య:** అందరిలోనూ గౌరవం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులతో విభేదాలు తొలగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరం.

**తుల:** చిన్ననాటి స్నేహితులను కలుసుంటారు. భూములు, వాహనాలు కొంటారు. ఆశయాలు నెరవేరతాయి. వ్యాపార, ఉద్యోగులకు అనుకూల సమయం. విందు వినోదాలు.

**వృశ్చికం:** కుటుంబబాధ్యతలతో ఉక్కిరిబిక్కిరి. ఆస్తి వివాదాలు. సోదరులు, సోదరీలతో కలహాలు. అప్పులు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకం.

**ధనుస్సు:** కుటుంబసమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వ్యవహారాలలో చికాకులు. మానసిక ఆందోళన. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి. దేవాలయ దర్శనాలు.

**మకరం:** రావలసిన సొమ్ము అందుతుంది. వివాదాల నుంచి బయటపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. భవిష్యత్‌పై కొత్త ఆశలు. వ్యాపార, ఉద్యోగాల్లో చిక్కులు తొలగుతాయి.

**కుంభం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవర్తమానాలు. అదనపు రాబడి. కాంట్రాక్టులు పొందుతారు. జీవిత భాగస్వామి ద్వారా ఆస్తిలాభం. వ్యాపార, ఉద్యోగాల్లో నూతనోత్సాహం.

**మీనం:** దూరప్రయాణాలు. రాబడి కంటే ఖర్చులు అధికం. కార్యక్రమాలు నత్తనడకన సాగుతాయి. కృషి ఫలించదు. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

సూర్యాపేట.. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అతిపెద్ద పట్టణంగా దీనికి పేరుం ది. జిల్లా కేంద్రం అయ్యా క వ్యాపారపరంగా, పారి శ్రామికంగా .. ఇలా అన్ని రంగాలలో శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. జనాభా, బహుళ అంత స్తుల భవన నిర్మాణాలు కూడా నానాటికీ పెరిగి పోతున్నాయి. అత్యంత సుందరంగా రూపుదిద్దు కుం టోంది. శనివారం రాత్రి ఇలా వెలుగు జిలుగులతో మహా నగరాన్ని తలపించేలా కనిపించింది.

- యాకయ్య, సాక్షి ఫొటోగ్రాఫర్, సూర్యాపేట



## ● ‘భానుపురి’ వెలుగులు

సూర్యాపేట పట్టణ వ్యూ

### కొనుగోలు చేసేందుకు వచ్చా..



మా బంధువుల ఇంట్లో ఫంక్షన్ ఉంది. అక్కడికి పిండి వంటకాలు తీసుకె ళ్లాలి. వాటిని చేయాలంటే రోజంతా పడుతుంది. పైగా రిస్క్. ఎప్పుడు ఇక్కడికే వచ్చి తీసుకెళ తాం. రుచిగా ఉండడంతో పాటు ప్రెష్‌గా ఉంటాయి.

-రమా, సూర్యాపేట

### పిండివంటలతోనే జీవనం



ఏడాది మొత్తం ఈ పనిలోనే ఉంటాం. దీనితోనే జీవనం గడుపుతున్నాం. సీజన్‌లో ఒకరిద్దరికి పని ఇస్తాం. మా పిండి వంటకాలకు మంచి గిరాకీ ఉంది. ఇతర ప్రాంతాల వారు కొనుగోలు చేయడం.. చేయించుకోవడం చేస్తారు.

- ఉపేందర్

## ఆహా.. ఏమి రుచి

# తినరా మైమరచి!

- ఆర్డరిచ్చిన అరగంటలోనే రుచికరమైన పిండి వంటలు
- ప్రతిరోజూ 400 కిలోల తినుబండారాలు తయారు
- విదేశాలకు సైతం భానుపురి ఘుమఘుమలు

**పట్టణంలోని తాళ్లగడ్డ అంటే పిండి వంటల తయారీకి పెట్టింది పేరు. విదేశాలకు సైతం ఎగుమతి అవుతున్నాయంటే ఇక్కడి పిండి వంటకాలకు ఎంత క్రేజ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. పిండి వంటకాలు తయారు చేస్తున్న కొన్ని కుటుంబాలు సుమారుగా 30 ఏళ్లుగా ఇదే వ్యాపారం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ప్రత్యేకంగా ఆర్డ రించి చేయించుకొని పోయినా ఆహా... ఏమి రుచి అంటూ మైమరచి తినాల్సిందే..**




**భానుపురి :** సూర్యాపేట పట్టణానికి చెందిన శ్రీరాముల కుటుంబీకులు పద్మశాలీలు. వీరి కుటుంబంలో ఓ ముస లావిడ పిండి వంటకాలను రుచికరంగా చేసేది. ఇరుగుపొ రుగు వారికి వంటకాలు చేస్తూ చిన్నపాటి దుకాణాన్ని నడి పేది. ఇలా రానురాను వారి కుటుంబంలోని అందరూ పిండి వంటకాలు చేయడంలో సిద్ధహస్తులుగా మారారు. 30 ఏళ్లుగా రుచికరంగా తయారు చేస్తున్న రెండుతరాల వారు పట్టణప్రజల మన్ననలు పొందుతున్నారు పది కుటుంబాలు పూర్తిగా వంటకాల తయారీ చేస్తూ.. మరో 15మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ఒక్కో కుటుంబం సీజన్ లో 40 కేజీల పిండి వంటకాలు తయారు చేస్తుంటారు.

**అరగంటలో తయారు..**

ఇంట్లో తయారు చేసుకోలేని వాళ్లు ఆర్డరిచ్చో.. పిండి ఇతర ఐటెమ్స్ అప్పగించి ప్రత్యేకంగా చేయించుకుంటే తాళ్లగడ్డలోని వంటకాలు చేసేవారు మాత్రం కస్టమర్ అక్కడ ఉండగానే అరగంటలో చేసి ఇస్తారు. ఇందుకు గాను కిలో పిండికి ఒక్కో రకానికి ఒక్కో ధర చొప్పున వసూలు చేస్తారు. పూస రూ.35, ఆకుపకోడి రూ.40, లడ్డూ రూ.100, అరిసెలు రూ.100, మిఠాయి రూ.100, బోంది, చెకోడి, పూసబిల్లలు రూ.80లకు చేస్తున్నారు. అదే అమ్మకానికి అయితే అరిసెలు కేజీ రూ.200, గరిజెలు కేజీ రూ.300లతో ఇతర అన్ని రకాల వంటకాలు కేజీకి రూ.160లకు విక్రయిస్తున్నారు. దీంతో పాటు శుభకార్యా లకు ఆర్డర్లపై తయారు చేసి ఇస్తుంటారు. అయితే ఇక్కడ తయా రయ్యే వంటకాల ఘుమఘుమలు వివిధ జిల్లాలతోపాటు రాష్ట్ర రాజధాని హైదరాబాదే కాదు .. విదేశాలనూ తాకుతు న్నాయంటే వాటి రుచి, శుచి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

## PUBLIC DEMOND

### మట్టి విగ్రహాలను నెలకొల్పాలి

వినాయక చవితికి వాడవాడలా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలని నెలకొల్ప డాన్ని నిషేధించాలి. మట్టి విగ్రహాలను నెల కొల్పి పర్యావరణాన్ని పరిరక్షించాలి. ఇందుకు అధికార యంత్రాంగం ముందస్తు అవగాహన కల్పిస్తే బాగుండేది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్ర హాలతో చెరువులు, కుంటలు కలుషితమవు తాయి. అధికారులు స్పందించాలి.



- గుంటూరు నటేష్, సూర్యాపేట

### పార్కులను ఆధునికీకరించాలి

సూర్యాపేట పట్టణంలో ఉన్న పార్కులు ఒ క్కటీ కూడా ఆహ్లాదకరంగా లేవు. సెలవు దినాల్లో పార్కులకెళ్లి గడపాలంటే ఆహ్లాద మే లేదు. పచ్చదనం కరువైంది. పార్కు లను ఆధునీకరించి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి. చిన్నారుల కోసం ఆట వస్తువులు, స్విమ్మింగ్ పూల్స్ ఏర్పాటు చేయాలి.



- సీహెచ్.యల్లయ్య, సూర్యాపేట

### రోడ్డుకు మరమ్మతులు చేయాలి

చిన్నపాటి వర్షం వచ్చినా సూర్యాపేటలోని కూరగా యల మార్కెట్ రోడ్డు చిత్తడిగా మారుతుంది. రోడ్డు మొత్తం బురదమయం గా మారి నడిచేందుకు కూడా వీలు లేకుండా ఉంటుంది. అధికారులు స్పందించి మార్కెట్ రోడ్డుకు మర మ్మతులు చేయించి చిత్తడి లేకుండా చర్యలు తీసుకోవాలి.



- పద్మారెడ్డి, సూర్యాపేట

## పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

ఎంజీయూ (నల్లగొండ రూరల్ ) : యూనివర్సిటీ పరిధిలోని బీఈడీ, బీపీఈడీ సెమిస్టర్ పరీక్షలను యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఆకుల రవి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని ఎన్జీ కాలేజీ, మహిళా డిగ్రీ కాలేజీలో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. అభ్యర్థులకు అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు.



**గమనిక**

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# 22న రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలు

**ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి**

నల్లగొండ :

రాజా బహుద్దూర్ కోత్వాల్ వెంకటరామారెడ్డి జయంతి సందర్భంగా ఈ నెల 22న రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలు ప్రారంభించ నున్నట్లు ఎంపీ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. శనివారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబ్బాక నర్సింహారెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. జయంతి వేడుకలను పురస్కరించకుని వెంకటరామారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీకి సీఎం కేసీఆర్ పది ఎకరాల స్థలాన్ని కేటాయించారని చెప్పారు. ఈ స్థలంలోనే సీఎం చేతుల మీదుగా ఈ నెల 22న నూతన భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. పది ఎకరాల స్థలంలో తొలి విడత రూ.10 కోట్లతో కన్వెన్షన్ సెంటర్, వృత్తి విద్యా శిక్షణ కేంద్రం, పాలిటెక్నిక్ కాలేజీ, హాస్టల్ భవనాలను నిర్మించనున్నట్లు ఎంపీ తెలిపారు. తెలంగాణలో విద్యావ్యాప్తికి అన్ని జిల్లాల్లో కూడా రెడ్డి హాస్టల్ భవనాలు నిర్మించిన ఖ్యాతి వెంకటరామారెడ్డికి దక్కిందన్నారు. ఆయనిచ్చిన స్ఫూర్తితోనే ఎంపీగా తన కోటా నిధుల నుంచి పద్మశాలి, నాయీబ్రాహ్మణ, యాదవ, దళిత సంఘాలకు కమ్యూనిటీ భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల్లో రెడ్డి హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థులు, పూర్వ విద్యార్థులు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని ఎంపీ గుత్తా కోరారు. సమావేశంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అబ్బగోని రమేష్, వలపురెడ్డి కోటిరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ గుత్తా

## చేనేత కళ అద్భుతం



చిటికిని పరిశీలిస్తున్న అధికారులు

భూదాన్‌పోచంపల్లి : సంప్రదాయ చేనేత కళ ఎంతో అద్భుతంగా ఉందని అంతరాష్ట్ర అధికారుల బృందం కొనియాడింది. శనివారం హైదరాబాద్‌లోని స్టాఫ్ కాలేజ్ ఆఫ్ కాలేజ్ ఇండియా ఆధ్వర్యంలో జార్ఖండ్, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాల్లో పనిచేస్తున్న 9 మంది మేనేజర్ల బృందం పోచంపల్లిని సందర్శించింది. భద్రావతి కాలనీలో తయారవుతున్న చేనేత వస్త్రాలు, మార్కెటింగ్, కార్మికులకు లభిస్తున్న గిట్టుబాటు, చేనేత కార్మికుల జీవన స్థితిగతులను పరిశీలించారు. అనంతరం టూరిజం పార్క్, చేనేత సహకార సంఘాన్ని సందర్శించారు. చేనేత వస్త్రాలు, డిజైన్లను పరిశీలించి చేనేత కార్మికుల కళానైపుణ్యాలను కొనియాడారు. అనంతరం వస్త్రాలను కొనుగోలు చేశారు. ప్రోగ్రామ్ డైరెక్టర్ ప్రగతి మాట్లాడుతూ జనరల్ మేనేజ్‌మెంట్ కోర్సులో రెండు వారాల శిక్షణ పొందుతున్న అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన నిమిత్తం ఇక్కడికి వచ్చారని చెప్పారు.

## జెడ్పీ చైర్మన్ కుమార్తె వివాహానికి ప్రముఖుల హాజరు



వధూవరులను ఆశీర్వదిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

నల్లగొండ : జిల్లా పరిషత్ చైర్మన్ నేనావత్ బాలూనాయక్ కుమార్తె క్యారోలిన్ (సుష్మిత), మాలోత్ రాజుల వివాహం శనివారం హైదరాబాద్‌లోని వీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహానికి పలువురు రాజకీయ ప్రముఖులు, నల్లగొండ, యాదాద్రి, సూర్యాపేట జిల్లాలకు చెందిన అధికారులు హాజరై వధూవరులను ఆశ్వీరదించారు. పీసీసీ అధ్యక్షుడు ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్‌రెడ్డి, హోంమంత్రి నాయని నర్సింహారెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, గాదరి కిషోర్ కుమార్, పైళ్ల శేఖర్ రెడ్డి, సీఎల్‌పీ ఉపనేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, తేరా చిన్నపరెడ్డి, పాల్వాయి స్రవంతి, మాజీ ఎమ్మెల్యేలు నోముల నర్సింహయ్య, జూలకంటి రంగారెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయాణరెడ్డి తదితరులు హాజరయ్యారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన

మర్రిగూడ: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనులను శనివారం కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు. వీరు మొదటగా ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి పనులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌సీ జైన్ మాట్లాడుతూ తనిఖీ చేసిన విషయాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యుడు అశోక్, ఎంపీడీఓ ఆర్.రామకృష్ణశర్మ, ఏపీఓ బి.రామచంద్రయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



భట్లపల్లి: ఉపాధి పనులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

## శ్రీకుమార్, అరుణ్‌కు సన్మానం

భువనగిరి : ఇటీవల కిలిమంజారో పర్వతాన్ని అధిరోహంచిన ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు శ్రీకుమార్, అరుణ్‌లకు శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.జడల అమరేందర్‌గౌడ్ సన్మానించారు. విద్యార్థులు మరెన్నో శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డుకౌన్సిలర్ ఏ.వీ కిరణ్‌కుమార్, టీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్కల చిరంజీవి, కరుణ్‌లు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న జడల అమరేందర్‌గౌడ్

పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులకు చిరునామా.. మిర్యాలగూడ పట్టణం. రైస్ ఇండస్ట్రీ నిర్వహణలో ఆసియా ఖండంలోనే ఈ ప్రాంతం రెండో స్థానంలో నిలిచి రైస్‌బౌల్‌గా పేరొందింది. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ద్వారా నీరు పుష్కలంగా రావడంతో వరిసాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. దీంతో పాటు రైస్ ఇండస్ట్రీ కూడా దినదినాభివృద్ధి చెందింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 420 పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులు ఉండగా, కేవలం ఒక్క మిర్యాలగూడ పట్టణంలోనే 91 మిల్లులు ఉండడం విశేషం. అంతేకాదు 10 వేల కార్మిక కుటుంబాల్లో ఈ పరిశ్రమ వెలుగులు నింపుతోంది. సాధారణ టెక్నాలజీతో ప్రస్థానం ప్రారంభించి ప్రస్తుతం సార్టెక్ టెక్నాలజీతో దూసుకెళ్తోన్న రైస్ ఇండస్ట్రీపై ఈవారం వీకెండ్ స్పెషల్.





# రైస్ బౌల్

## పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులకు కేరాఫ్.. మిర్యాలగూడ



- 1977లో ప్రారంభమైన పరిశ్రమల ప్రస్థానం
- ఆధునిక టెక్నాలజీతో దినదినాభివృద్ధి చెందుతున్న వ్యాపారం
- ఉమ్మడి జిల్లాలో వేల కుటుంబాలకు ఉపాధి
- ఆసియా ఖండంలోనే రైస్ ఇండస్ట్రీకి ప్రత్యేక గుర్తింపు

మిర్యాలగూడ :

మిర్యాలగూడ పట్టణంలో 1968లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఏర్పడింది. 1974లో అసోసియేషన్ భవనం కూడా నిర్మితమైంది. నాటి నుంచి నేటి వరకు కూడా ఈ పరిశ్రమ ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. మిర్యాగూడ పట్టణంలో 1977లోనే పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులు ప్రారంభమయ్యాయి. ఆ ఏడాది కేవలం ఆరు బాయిల్డ్ రైస్ మిల్లులతో ప్రారంభమైన రైస్ ఇండస్ట్రీ వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతోంది. నాటి నుంచి సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలో మిర్యాలగూడ పట్టణంలోనే 91 రైస్ మిల్లులు, హుజూర్‌నగర్‌లో 14, కోదాడలో 25, హాలియాలో 9 మిల్లులు స్థాపించబడ్డాయి. మిర్యాలగూడకు రైల్వేలైన్ లేనప్పుడు విజయవాడ, కాచిగూడ, భువనగిరి నుంచి బియ్యం ఎగుమతి చేసేవారు. కానీ 1982వ సంవత్సరంలో రైల్వే లైన్ మిర్యాలగూడకు రావడం వల్ల ఎగుమతి ఖర్చులు తక్కువ కావడంతో రైస్ మిల్లులు ఎక్కువగా స్థాపించారు. బాయిల్డ్ రైస్‌కు కావాల్సిన ధాన్యం ఎక్కువగా నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో పండడంతో రైస్ ఇండస్ట్రీ రోజురోజుకు కొత్త రూపుదాల్చుతోంది.

మిర్యాలగూడ : ఓ మిల్లులోని బియ్యం, ధాన్యం బస్తాలు

### ఇక్కడి రైస్‌మిల్లులకు ప్రత్యేక గుర్తింపు

మిర్యాలగూడ ప్రాంతంలోని రైస్ మిల్లులకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మొట్టమొదట పారాబాయిల్డ్ రైస్ మిల్లులతో ప్రారంభమైన ప్రస్థానం ఇప్పుడు సార్టెక్ రైస్ మిల్లులతో నిర్వహిస్తున్నాం. ఆధునిక టెక్నాలజీని వినియోగిస్తేనే బియ్యం మార్కెట్‌లో విక్రయించుకునే పరిస్థితి ఉంది. దీంతో ఆధునిక టెక్నాలజీ వైపు దృష్టి మరల్చాం. ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. ఆయకట్టులోని రైతులకు కూడా ధాన్యం విక్రయంలో ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం.

- కె. రమేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, మిర్యాలగూడ

### బియ్యం ఎగుమతులు ఇక్కడినుంచే..

హైదరాబాద్, వరంగల్‌తో పాటు ఇతర రాష్ట్రాలు, దేశాలకు కూడా మిర్యాలగూడ నుంచే ఎక్కువగా బియ్యం ఎగుమతి అవుతున్నాయి. మన బియ్యానికి ఇతర రాష్ట్రాలు, దేశాల్లో మంచి గిరాకీ ఉంది. పార్‌బాయిల్డ్ రైస్ మిల్లుల నుంచి తయారైన బియ్యాన్ని ఎక్కువగా ముంబయి మార్కెట్‌కు తరలిస్తారు. అలాగే ధాన్యాన్ని సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టుతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా దిగుమతి చేసుకుంటాము.

- శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి, మిర్యాలగూడ

### ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం..

రైస్ మిల్లుల వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారుగా 8 నుంచి పది వేల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. ప్రస్తుతం హమాలీ కార్మికులు మన ప్రాంతంలో లేకపోవడం వల్ల బిహార్ నుంచి కొందరు వచ్చి ఇక్కడ ఉపాధి పొందుతున్నారు. సుమారుగా మూడు వేల మంది హమాలీ కార్మికులు బిహార్‌కు చెందిన వారు ఉన్నారు. ఇక్కడి రైస్ మిల్లుల వల్ల ఇతర రాష్ట్రాల వారికి కూడా ఉపాధి కల్పించడం గర్వంగా ఉంది.

- గందె రాము, రైస్ మిల్లర్, మిర్యాలగూడ



మిర్యాలగూడలోని పార్‌బాయిల్డ్ రైస్‌మిల్లులు







మిర్యాలగూడ : ధాన్యం దిగుమతి చేసేందుకు క్యూలో ఉన్న లారీలు

# మన బియ్యం విదేశాల్లో ఫేమస్

**శ్రీలంక, దుబాయ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా దేశాలకు ఇక్కడి నుంచి బియ్యం ఎగుమతి**



ఎగుమతికి సిద్ధంగా ఉన్న బియ్యం

**మిర్యాలగూడ :** మిర్యాలగూడ పరిసర ప్రాంతాల నుంచి సేకరించిన బియ్యం ఇతర దేశాలకు కూడా ఎగుమతి అవుతున్నాయి. ప్రధానంగా హైదరాబాద్, వరంగల్‌కు ఎక్కువ బియ్యం ఎగుమతి అవుతాయి. అంతేకాకుండా శ్రీలంక, దుబాయ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా దేశాలకు కూడా ఇక్కడి నుంచి బియ్యం ఎగుమతి అవుతుంటాయి. ఆయా దేశాల్లో అక్కడ పండించే బియ్యం కంటే మనం బియ్యాన్నే ఎక్కువ ఇష్టపడుతుంటారు. బాయిల్డ్ బియ్యం ఎక్కువగా తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, కేరళ, గుజరాత్ రాష్ట్రాలతో పాటు చెన్నై పోర్టు నుంచి శ్రీలంకకు ఎగుమతి చేస్తారు. పచ్చి బియ్యం దుబాయ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా దేశాలకు కూడా నేరుగా మిర్యాలగూడ నుంచి బియ్యం ఎగుమతి చేస్తున్నారు.

### ఇతర జిల్లాల నుంచి ధాన్యం దిగుమతి

సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు ప్రాంతంలోని ధాన్యం పూర్తిగా కొనుగోలు చేసినా ఇంకా ఇతర ప్రాంతాల నుంచి రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకుంటారు. ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్ పూర్తి కాగానే ధాన్యం నిల్వలు పెట్టుకొని ఏడాదంతా వ్యాపారం సాగిస్తుంటారు. ఖరీఫ్‌లో ఖమ్మం, నిజామాబాద్ జిల్లా వర్ని, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ జిల్లా నుంచి ఖరీఫ్ ధాన్యం దిగుమతి చేసుకుంటుండగా, రబీలో నంద్యాల నుంచి కూడా ధాన్యం దిగుమతి చేసుకుంటారు.

# కస్టమ్ మిల్లింగ్‌తో మిల్లర్లకు ఊరట

కస్టమ్ మిల్లింగ్ వల్ల రైస్ మిల్లర్లకు కొంత మేర ఊరట కలుగుతోంది. ప్రతి ఏటా ఐకేపీ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం కస్టమ్ మిల్లింగ్ పేరుతో బియ్యం పట్టించడానికి మిల్లర్లకు ఇస్తుంది. ధాన్యంలో 68 శాతం బియ్యాన్ని ప్రభుత్వానికి ఇస్తారు. ధాన్యం కొనుగోలు చేసి నిర్వహించ కోలేని కొంత మంది మిల్లర్లు కష్టకాలంలో ప్రభుత్వం ధాన్యం ఇవ్వడం వల్ల కొంత మేరకు ఊరట కలుగుతుంది. ప్రభుత్వం ఇచ్చే ధాన్యానికి కస్టమ్ చార్జీలు చెల్లిస్తుంది. ప్రభుత్వం 2016–17 రబీ సీజన్‌లో ప్రభుత్వం ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల ద్వారా 3.26 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. కాగా కస్టమ్ మిల్లింగ్ కోసం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 86 రైస్ మిల్లులకు ఇవ్వగా, ఎక్కువగా సుమారు 60 రైస్ మిల్లులకు మిర్యాలగూడ ప్రాంతం వారికే ఇచ్చారు. అందుకు గాను మిల్లర్ల నుంచి 2.21 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉంది. అయితే ఈనెలాఖరు వరకు గడువు విధించారు. కానీ ఇప్పటికే కొన్ని రైస్ మిల్లుల వారు నూరు శాతం బియ్యం ఇచ్చారు. సీఎంఆర్ వల్ల మిల్లర్లకు కొంత మేలే జరుగుతుంది.



ధాన్యం కాంటా వేస్తున్న హమాలీలు

# ఉపాధికి

• రైస్ ఇండస్ట్రీతో ఉమ్మడి జిల్లాలో పది వేల కుటుంబాలకు ఉపాధి • ఇందులో మూడ

**మిర్యాలగూడ :** ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రైస్ ఇండస్ట్రీ వల్ల ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. ప్రతి రైస్ మిల్లులో 50 నుంచి 80 మంది వరకు వివిధ రకాలుగా ఉపాధి పొందుతున్నారు. హమాలీ కార్మికులతో పాటు లారీ డ్రైవర్లు, మిల్లు డ్రైవర్లు, గుమస్తాలు, పాత బస్తాలు కుట్టేవారు ఇలా ఒక్కొక్కరు ఒక్కో ఉపాధి పొందుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని 420 రైస్ మిల్లుల్లో సుమారుగా పది వేల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. గతంలో మన ప్రాంతానికి చెందిన వారు హమాలీ కార్మికులుగా పని చేసే వారు కానీ ప్రస్తుత పరిస్థితుల కారణంగా హమాలీ కార్మికులుగా మన ప్రాంతానికి చెందిన వారు పని చేయడం లేదు. కేవలం గుమస్తాలుగా ఇతర పనుల్లో మాత్రమే ఉంటున్నారు. రైస్ మిల్లుల్లో కార్మికులుగా పని చేస్తున్న వారు రోజుకు రూ.500 నుంచి రూ.800 వరకు సంపాదిస్తున్నారు.

### 70 శాతం కార్మికుల సంక్షేమానికి..

రైస్ మిల్లుల్లో పని చేస్తున్న కార్మికులకు మిల్లుల యాజమాన్యం పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కూడా కల్పిస్తున్నారు. పూర్తి స్థాయిలో రైస్ మిల్లర్లు కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయకున్నా 70

శాతం

ఉప
బిహార్
మిర
నివ
చేస్తున

ప్రవ
మంది

### రైస్‌మిల్లులే జీవనాధారం



పట్టణం శివారులో ఉన్న రైస్ మిల్లులు మాకు జీవనాధారంగా మారాయి. ఇవి కూలీలకు ఉపాధి కల్పిస్తున్నాయి. మిల్లులతో హమాలీల జీవితం ముడిపడి ఉంది. వీటి వల్లే నిరంతర ఉపాధి లభిస్తుంది. ఈ పరిశ్రమలు మా జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి.

- మచ్చ ఎల్లయ్య, తాళ్లగడ్డ, హమాలీ

### నాలు
### ఇంటి

మాది బి
గ్రామం
హమాలీ
వచ్చారు
పని చే
నేను మే
రూ.1,5

### పదేళ్ల క్రితం వచ్చా..

పదేళ్ల క్రితం నేను మిర్యాలగూడకు వచ్చాను. రైస్ మిల్లుల్లో హమాలీ కార్మికుడిగా ప
మాకు ఇక్కడ సరిపోను పని దొరుకుతుంది. 15 రోజులకు ఒకసారి మాకు రావాల్సిన డ
నుంచి తీసుకుని పంచుకుంటాం. మేము ఆరు మాసాలకు ఒకసారి బిహార్‌కు వెళ్లి మా
భ్యులతో గడుపుతాం.

- పులీస్‌సింగ్, హమ







# ...నెలవు..

## ...వేల మంది బిహార్ హమాలీలే.. • కార్మికులకు అందుతున్న పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం

...రైస్ మిల్లర్లు కార్మికులు సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్నారు.

### ...ప్రతి మిల్లులో బిహార్ కార్మికులు

...మ్మడి జిల్లా వ్యాప్తంగా మూడు వేల మంది ...రాష్ట్రానికి చెందిన కార్మికులు వివిధ రైస్ ...ల్లుల్లో పని చేస్తున్నారు. వీరు స్థానికంగానే ...వాసం ఉంటూ హమాలీ కార్మికులుగా పని ...న్నారు. గతంలో మన ప్రాంతంలో తక్కువ ... మంది బిహార్‌కు చెందిన వారు ఉండగా ...స్తుతం ప్రతి రైస్ మిల్లులో సుమారుగా 30 ... ఆరాష్ట్రానికి చెందిన కార్మికులే ఉండడం ...గమనార్హం. వీరు దినసరి కూలీలుగా పని చేయడం వల్ల రోజుకు రూ.500 పైగా సంపాదిస్తున్నారు.



ధాన్యం బస్తాలు మోస్తున్న హమాలీలు

### ...గు నెలలకోసారి ...కి వెళ్తా..



...బిహార్ రాష్ట్రంలోని కర్‌సౌలీ ... అక్కడి నుంచి 30 మంది ...లు నాతో పాటు ఇక్కడికి ... త్రిపురారంలోని రైస్ మిల్లులో ...స్తూ ఉపాధి పొందుతున్నాం. ఈ రైస్ మిల్లులో తొమ్మిదేళ్లుగా ...స్త్రీగా పనిచేస్తున్నా. సీజన్‌లో రోజుకు రూ .1,000 నుంచి ...500 సంపాదిస్తున్నా. నాలుగు నెలలకోసారి ఇంటికి వెళ్తా.

- దినేష్‌యాదవ్, రైస్ మిల్లు మేస్త్రీ, బిహార్



...ని చేస్తున్నా. ...బ్బులు మేస్త్రీ ... కుటుంబస

...ాలీ, బిహార్



# సార్టెక్ టెక్నాలజీతో..

**ఉమ్మడి జిల్లాలో 80 శాతం మిల్లులు ఈ టెక్నాలజే వినియోగం**

**బియ్యంలో రాళ్లు, మట్టిపెల్లలు లేకుండా చూడడం దీని ప్రత్యేకత**

### బియ్యం ధరలు

| బియ్యం రకం | ధరలు (క్వింటాకు) |
|---|---|
| బాయిల్డ్ బియ్యం | రూ.2,350 |
| స్టీమ్ బియ్యం | రూ.3,800 |
| పచ్చి బియ్యం | రూ.4,200 |



**మిర్యాలగూడ :** ఇక్కడి రైస్ మిల్లులు సాధారణ టెక్నాలజీతో ప్రారంభమై ప్రస్తుతం సార్టెక్ టెక్నాలజీతో నడుస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నూటికి 80 శాతం మిల్లులు ఈ టెక్నాలజీలోనే కొనసాగుతున్నాయి. ఇటాచీ కంపెనీకి చెందిన సార్టెక్ టెక్నాలజీని ఉపయోగించి మిల్లులు బియ్యం నాణ్యతను పెంచుతున్నాయి. బియ్యం పట్టే సమయంలో బియ్యంలో వచ్చే నల్ల గింజలు, ఎర్ర గింజలు, మట్టి పెల్లలు, రాళ్లు లేకుండా చేసేందుకు ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. అంతే కాకుండా బియ్యం కూడా సన్నగా, మెరిసే విధంగా చేస్తోంది. అలా ఉంటేనే ఎగుమతి శాతం అవకాశం ఉన్నందున ఎక్కువ మంది మిల్లర్లు ఈ సార్టెక్ టెక్నాలజీని వినియోగిస్తున్నారు.

### మిర్యాలగూడలోనే మొదటగా మిల్లులు

నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడలోనే మొట్టమొదట పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులు ప్రారంభమయ్యాయి. 1977లో నిర్మించిన మిల్లులు ఇంకా కొనసాగుతున్నాయి. గతంలో ఉన్న యాజమాన్యం మారినప్పటికీ కొత్తవారితో ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. మిర్యాలగూడలో మొట్టమొదట స్థాపి చిన పార్‌బాయిల్డ్ రైస్ మిల్లుల్లో శ్రీ వెంకటరమణ పార్‌బాయిల్ట్ రైస్ మిల్లు, సీతారామాంజనేయ, వీరాంజనేయ, జనతా రైస్ ఇండస్ట్రీలు ఇంకా నిర్విరామంగా కొనసాగుతుండడం విశేషం.


### ఏ కాలంలోనైనా పని దొరుకుతుంది



మిర్యాలగూడ పట్టణం పరిధిలో నెలకొల్పిన రైస్‌మిల్లుల వల్ల ఏకాలంలోనైనా మాకు పని దొరుకుతుంది. పనులు వెతుక్కోవాల్సిన అవసరం లేదు. కష్టపడే హమాలీకి తిండి తిప్పలకు బాధ లేదు. కూలీ వేతనాలు కూడా తగు సమయంలో ఇవ్వడం వల్ల పిల్లలను మంచి చదువులు చదివించుకుంటున్నాం. పంట దిగుబడులు ఇచ్చినప్పుడు ఎక్కువ పని గంటలు పని లభిస్తుంది. ధాన్యం నిలువ అనంతరం వేసవి కాలంలో వాటిని బియ్యంగా మలిచే సమయంలో ఉపాధి లభిస్తుంది. మండలంలో ఉన్న రైస్ మిల్లులతో హమాలీ కార్మికులకు ఉపాధి లభిస్తుంది. గతంలో ప్రతి మూడేళ్లకోసారి మిల్లు లావాదేవీలపై 20శాతం బోనస్‌గా ఇచ్చేవారు. ప్రస్తుతం 15శాతం మాత్రమే ఇస్తున్నారు. ధరలకు అనుగుణంగా కూలిరేట్లు పెంచితే మరింత బాగుంటుంది. ప్రస్తుతం ఎగుమతి, దిగుమతికి మూడు రూపాయలే ఇస్తున్నారు.

-గువ్వల వెంకన్న, హమాలీ, యాద్గార్‌పల్లి







సాగర్ ఎడమ కాల్వ

# ఆయకట్టు అన్నదాతకు భరోసా..

- రైస్ మిల్లులతో రైతులకు ప్రయోజనం
- రవాణా చార్జీలు లేకుండా మిల్లుల్లో ధాన్యం విక్రయం
- మిగతా వారి కంటే ఎక్కువ ధర చెల్లింపు

మిర్యాలగూడ :

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు రైతులకు మిర్యాలగూడ పరిధిలోని పార్‌బాయిల్డ్ రైస్ మి ల్లులు భరోసా కల్పిస్తున్నాయి. ఈ ఆయకట్టు పరిధి లో నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లోని 17 మండలాల్లో 3.60 లక్షల ఎకరాల్లో వరి, వివిధ రకాల పంటలు సాగవుతున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఎక్కువగా సన్నరకం ధాన్యం పంటలు సాగు చేసి ఆయకట్టు పరిధిలో ఉన్న నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, హాలియా, సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్, కోదాడ సమీపంలోని రైస్ మిల్లులకు విక్రయించుకుంటున్నారు. అదేవిధంగా రబీ సీజన్‌లో పండించిన 1001, 1010 రకం ధాన్యం విక్రయించుకోవడానికి కూడా పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులు అనుకూలంగా ఉండడం వల్ల రైతులకు ఇబ్బందులు తప్పాయి. రైతులకు మిల్లులు అందుబాటులో ఉండడం వల్ల రవాణా చార్జీలు కూడా మిగులుతున్నాయి. అంతే కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన రైతుల కంటే ఆయకట్టు రైతులకు మిల్లర్లు క్వింటాకు అదనంగా రూ.100 నుంచి రూ.150 ఎక్కువ ధర చెల్లిస్తున్నారు.

ఆయకట్టులో వరిపొలాలు



## సమీప మిల్లులో ధాన్యం విక్రయిస్తా..



పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి స్థానికంగా మార్కెట్ సౌకర్యం అందుబాటులో లేదు. మార్కెట్‌కు వెళ్లాలంటే మిర్యాలగూడకు వెళ్లాలి. అంతదూరం వెళ్లలేక ఏటా గ్రామ సమీపంలోని రైస్ మిల్లులోనే ధాన్యం విక్రయిస్తున్నా. రవాణా భారం కూడా తగ్గుతుంది. దీంతో కొంత మేలు జరుగుతోంది.

– అనుముల సుధాకర్‌రెడ్డి, రైతు, త్రిపురారం

## ఆయకట్టు రైతులకు మేలు



మిర్యాలగూడ పరిధిలో వెలసిన రైస్ మిల్లుల వల్ల రైతులకు మేలు జరుగుతుంది. రైస్ మిల్లుల యజమానులకు , రైతులకు ఉన్న అనుబంధం వల్ల కొన్ని మిల్లుల యాజమాన్యాలు రైతుకు ముందస్తు పెట్టుబడులకు డబ్బులు కూడా సమకూర్చుతున్నారు. భారీగా దిగుబడి వచ్చిన సమయంలో మిల్లుల్లో ధాన్యం కొనుగోలు చేయడం వల్ల రైతులకు ఇబ్బందులు తొలిగి పోతున్నాయి.

– పి.గోవిందరెడ్డి, రైతు, కిష్టాపురం(మిర్యాలగూడ)

## సులభంగా మార్కెట్ చేసుకుంటున్నాం

రైస్ మిల్లులను విరివిరిగా నెలకొల్పడంతో పండించిన ధాన్యం సులభంగా మార్కెట్ చేసుకొనేందుకు తోడ్పడుతున్నాయి. మిల్లుల మధ్య పోటీ ఏర్పడడం వల్ల ధాన్యానికి గిట్టుబాటు ధర లభిస్తుంది. ధాన్యం అమ్మిన వెంటనే బిల్లు చెల్లిస్తున్నారు. దీంతో మాకు ప్రయోజనం చేకూరుతుంది. మిల్లులు లేకపోతే ధాన్యం మార్కెట్ చేసుకోవడంలో ఇక్కట్లు ఎదురయ్యేవి. వ్యయప్రయాసలు ఉండేవి.

– దండ కమలాకర్‌రెడ్డి, రైతు, కొత్తగూడెం (మిర్యాలగూడ)



## మార్కెట్ కంటే రైస్ మిల్లులే నయం

పండిన ధాన్యాన్ని మార్కెట్ యార్డు, పీఏసీఎస్, ఐకేపీ కేంద్రాలకు తరలిస్తే రోజుల తరబడి నిరీక్షించాలి. మిల్లుల్లో అయితే నేరుగా తరలించి వెంటనే డబ్బులు తీసుకోవచ్చు. అవసరమున్నప్పుడూ యాజమాన్యాల నుంచి ఇబ్బందులు లేకుండా పెట్టుబడులకు డబ్బులు తీసుకునేందుకు వీలుంది. మార్కెట్ యార్డులో అయితే నెలల తరబడి బిల్లులు రాక ఇబ్బంది పడాల్సి వస్తుంది.

– జెర్రిపోతుల శ్రీను, రైతు, మొల్కపట్నం(వేములపల్లి)



## ముందుగానే పెట్టుబడి డబ్బులు తీసుకుంటాం..



రైస్ మిల్లుల వల్ల ధాన్యం అమ్మకాలు సునాయాసంగా జరుగుతున్నాయి. అవసరమున్నప్పుడూ ముందస్తుగానే మిల్లు యాజమాన్యాల నుంచి వ్యవసాయ పెట్టుబడులకు డబ్బులు తీసుకుంటున్నాం. పంట చేతికి వచ్చిన వెంటనే పెట్టుబడి పెట్టిన మిల్లు యజమానికి ధాన్యం విక్రయిస్తున్నాం. దీంతో పెట్టుబడి పోను మిగతా డబ్బులు వెంటనే చెల్లిస్తున్నారు. ప్రయోజకంగా ఉన్నాయి.

– పగిళ్ల రామ్మూర్తి, రైతు, వేములపల్లి

## రవాణా ఖర్చులు కూడా లేవు



పండించిన ధాన్యం మిర్యాలగూడకు వెళ్లి విక్రయించుకోవాలి. రవాణా ఖర్చులు అధికమవుతున్నాయి. మా గ్రామ సమీపంలోని రైస్ మిల్లులు ఉండటం వల్ల మాకు చాలా సౌకర్యవంతంగా ఉంది. ధాన్యం ఇక్కడే విక్రయిస్తున్నాం. డబ్బులు కూడా 15 రోజుల్లో ఇస్తారు.

– బచ్చలకూరి భద్రమ్మ, రైతు, త్రిపురారం

# విశ్వకర్మల అభ్యున్నతికి కృషి

బీసీ కమిషన్ సభ్యుడు జూలూరు గౌరీశంకర్

కోదాడ :

రాష్ట్రంలోని విశ్వకర్మల అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక సర్వేను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు జూలూరు గౌరీశంకర్ అన్నారు. శనివారం ఆయన కోదాడలో పర్యటించారు. కోదాడ పట్టణంలో బంగారుషాపు బజారులోని స్వర్ణకారులు, బంగారు మెరుగు పరిచే షాపులను పరిశీలించి వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దీనితో పాటుగా సూర్యాపేటరోడ్‌లో గల వడ్రంగిషాపులను పరిశీలించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు వారికి ఎదురవుతున్న సమస్య లను ఆయన దష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి విశ్వకర్మ కులవృత్తులపై, వారి జీవన విధానంపై సర్వే జరిపి వారికి కావాల్సిన మౌలిక సౌకర్యాలపై అధ్యయనం చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలి పారు. వడ్రంగులు తయారు చేసే వివిధ వస్తువులను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో వినియోగించే విధంగా నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామన్నారు. ఇ ప్పటికే ముస్లిం, యాదవ, నాయీబ్రాహ్మణ, రజక, చేనేత వృత్తులపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి పి.నరేందర్‌రెడ్డి, శ్రీనివాస రెడ్డి, డాక్టర్ బ్రహ్మం, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ వెలిశాల రాణాప్రతాప్, సీతారామాచారి, రేపూరి సత్యనారాయణ, అద్దోజు శ్రీనివాసాచారి, నర్సింహాచారి, జూలూరు యజ్ఞం, శివ తదితరులు పాల్గొన్నారు.


వడ్రంగి షాపు యజమానితో మాట్లాడుతున్న జూలూరు గౌరీశంకర్

## నైపుణ్య పరీక్షలతో ఎంతో మేలు : డీఈఓ


ప్రశ్నపత్రాలను విడుదల చేస్తున్న సభ్యులు

సూర్యాపేటటౌన్ : పిల్లలకు శాస్త్రీయ ప్రయోగ నైపుణ్యమైన పరీక్షలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని డీఈఓ ఎల్.దేవరాజ్ అన్నారు. శనివారం పట్టణంలోని సిటీ టాలెంట్ హైస్కూల్‌లో ప్రఖ్యాత ఐఐటీ ఆచార్యులు హెచ్‌సీ వర్మ ప్రత్యేక పర్యవేక్షణలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ నేతృత్వంలో విజ్ఞానభారతి జాతీయ అన్వేషిక భౌతిక శాస్త్ర ప్రయోగ నైపుణ్య పరీక్షను జిల్లా విద్యాశాఖ సహకారంతో నిర్వహించారు. ఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రాలను ఆయన విడుదల చేశారు. సూర్యాపేట జిల్లా కన్వీనర్ అంకతి వెంకన్న మాట్లాడుతూ జిల్లాలోని 40 పాఠశాలల నుంచి 250 మంది విద్యార్థులు హాజరై తమ ప్రతిభను నిరూపించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గోళ్లమూడి రమేష్‌బాబు, వనమాల వెంకటేశ్వర్లు, సతీష్, జాఫర్, రాజేందర్, మురళీధర్, నర్సింహ్మారావు, ఆవుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 'పేట'లో 15.54 మిల్లీమీటర్ల వర్షపాతం

సూర్యాపేటవ్యవసాయం : జిల్లా వ్యాప్తంగా రెండురోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. శనివారం కోదాడలో అత్యధికంగా 25.2మిల్లి మీటర్ల వర్షపాతం నమోదుకాగా కనిష్ఠంగా జాజిరెడ్డిగూడెంలో 6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా సగటున 15.54 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మండలాల వారీగా నమోదైన వర్షపాతం ఈ విధంగా ఉంది. చిలుకూరు 23.0 మి.మీ, మేళ్లచెరువు 22.6, నడిగూడెం 22.0, మునగాల 20.2, ఆత్మకూర్(ఎస్) 18.2, హుజూర్‌నగర్ 17.4, చివ్వెంల 16.4, మఠంపల్లి 16.2, నూతన్‌కల్ 15.4, మోతె 12.6, తుంగతుర్తి 12.4, సూర్యాపేట 12.2, నేరేడుచర్ల 10.0, గరిడేపల్లి 9.6, తిరుమలగిరి 9.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# తేనెటీగలను సంరక్షించాలి

• కేవీకే కార్యదర్శి డాక్టర్ ఘంటా గోపాల్‌రెడ్డి

గరిడేపల్లి (హుజూర్‌నగర్) : అమోఘమైన ఆహారపు విలువలు, ఔషధగుణాలు కలిగిన తేనెటీగల సంరక్షణ మనందరి బాధ్యత అని కేవీకే కార్యదర్శి డాక్టర్ ఘంటా గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గడ్డిపల్లి కేవీకే వ్యవసాయ క్షేత్రంలో ప్రపంచ తేనెటీగల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు ఉపయోగించే పురుగుమందుల వల్ల ప్రపంచ వ్యాప్తంగా తేనెటీగలు చనిపోవడం ద్వారా తేనె పరిశ్రమ నిర్వీర్యం అవుతుందన్నారు. తేనె పరిశ్రమను ఏర్పాటుచేసుకొని కొద్దిపాటి పెట్టుబడితో స్వల్పకృషితో గృహ పరిశ్రమగా మంచి ఆదాయాన్ని, ఆరోగ్యాన్ని పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ నర్సింహ్మారెడ్డి, బి.లవకుమార్, జి. నర్మద, ఎన్.సుగంధి, ఎం. రంగారెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఘంటా గోపాల్‌రెడ్డి

## సాయం చేయడమే జాగృతి ధ్యేయం


నోటు పుస్తకాలు అందజేస్తున్న ఉపేందర్‌రావు

అర్వపల్లి (తుంగతుర్తి) : పేదలకు సాయమందించడమే తెలంగాణ జాగృతి ధ్యేయమని ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు రంగినేని ఉపేందర్ రావు అన్నారు. శనివారం జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో జాగృతి ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థిని, విద్యార్థులకు 800 నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేడె రాజీవ్‌సాగర్ సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను అన్ని రకాలుగా ఆదుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ పున్న ప్రమీల, టీజీవీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గఫార్‌ఖాన్, యలగందుల మల్లేష్‌నేత, జిల్లా పీఆర్‌టీ బొడ్రాయి మహేష్, కె.సతీష్‌రెడ్డి, హెచ్‌ఎం ఎం.తబిత, నాగునాయక్, శ్యాంనాయక్, బి. జానకమ్మ ఉన్నారు.

## దేశభక్తిని పెంచుకోవాలి


నియామకపత్రం అందజేస్తున్న శంకర్‌గౌడ్

నేరేడుచర్ల (హుజూర్‌నగర్) : విద్యార్థి దశలో నుంచే నాయకత్వ లక్షణాలు, దేశభక్తి పెంపొందించుకోవాలని రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని శంకర్‌గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకొని తమ సంస్థ పనిచేస్తోందన్నారు. భారతదేశ సమగ్రతకు విద్యార్థులందరూ తోడ్పాటునందించాలని కోరారు. దేశం కోసం యువతరం, విద్యార్థిలోకం ఉద్యమించాలని, రానున్న రోజుల్లో ఎలాంటి విపత్తులు సంభవించిన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొల్లిపాలక జగదీశ్‌ను నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి శోభన్ బాబు, జిల్లా బంటి సందీప్, నామా నవీన్, కాలంచెర్వు లింగయ్య తదితరులు ఉన్నారు.

# సామాజిక సేవలో లయన్స్‌క్లబ్‌కు వందేళ్ల చరిత్ర

నేరేడుచర్ల (హుజూర్‌నగర్) : సామాజిక సేవలో లయన్స్ క్లబ్ వందేళ్ల చరిత్ర సొంతం చేసుకుందని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నేతి రఘుపతి పేర్కొన్నారు. నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ 17వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారణ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జాతీయంగా అంతర్జాతీయంగా కోట్లాది రుపాయల సేవా కార్యక్రమాలతో క్లబ్ ముందంజలో ఉందన్నారు. కంటిచూపు కోల్పోయిన ఎంతో మంది నిర్భాగ్యులకు ఉచితంగా ఆపరేషన్లు చేయించి చూపు ప్రసాధించామన్నారు. లయన్స్‌క్లబ్ భవన నిర్మాణానికి స్థలం విరాళంగా లభించినందున త్వరితగతిన భవన నిర్మాణం చేపట్టాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా విశ్రాంతి ఉపాధ్యాయుడు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి బట్టు మధు, కోశాధికారిగా కందిబండ శ్రీనివాస్‌లు ఎన్నికకాగా క్లబ్ సంప్రదాయం ప్రకారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేబినెట్ జాయింట్ సెక్రటరీ టి.మురళీధర్‌రెడ్డి, రీజనల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, జిల్లా కోఆర్డినేటర్ సాదినేని శ్రీనివాస రావు, వీరమళ్ల కృష్ణయ్య, రాచకొండ అంజయ్య, రాచకొండ రాంమోహన్‌రావు, పోలా విశ్వనాథం, బాలన సైదులు, తాటికొండ రామనర్సింహారెడ్డి, కొణతం చిన్న వెంకటరెడ్డి, కె. సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న నేతి రఘుపతి

## ముట్టడిని విజయవంతం చేయాలి

సూర్యాపేట : ఈ నెల 21న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన డీపీఈఈ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం (టీజీయూఎస్) జిల్లా అధ్యక్షుడు ధరావత్ మోతీలాల్‌నాయక్ అన్నారు. శనివారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌డబ్ల్యూడీకి సంబంధం లేకుండా విద్యాశాఖ తీసిన మెమో 26559ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీఓనంబర్ 342 ప్రకారం తర్వాత ప్రమోషన్, ఫస్ట్‌జోన్ రేషన్ నిబంధనను తొలగించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు పైచదువులకు అవకాశం కల్పించాలన్నారు. ఉమ్మడి సర్వీసు అమలు చేసి దసరా సెలవులలోపు ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు కల్పించాలన్నారు. సమావేశంలో వస్రాంనాయక్, గౌతమ్‌నాయక్, రాములు, వీరన్న, లింగా, బాసు, రాంబాబు, భద్రు, సైదా, భగ్గులాల్, శంకర్, వెంకన్న, లాలు, భిక్షం, జాన్ పాల్గొన్నారు.

# మతం పేరుతో కుల మార్పిడి దారుణం

హుజూర్‌నగర్ : మతం పేరుతో కుల మార్పిడి చేసుకోవడం దారుణమని ఆలిండియా దళిత క్రైస్తవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కే.జే.ఉదయ్‌బాబు అన్నారు. శనివారం పట్టణంలోని టౌన్‌హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మతం అనేది కేవలం మనసుకు సంబంధించిన ఒక ఆధ్యాత్మిక చింతన మాత్రమేనని, మతాన్ని బట్టి మనిషి జీవన మనుగడ మారదన్నారు. క్రైస్తవ మతాన్ని స్వీకరించారు అనే సాకుతో మాల, మాదిగలకు జన్మతహా ఉన్న కులాన్ని మార్చి బీసీ- సీలుగా పరిగణించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 71 సంవత్సరాలు అయినప్పటికీ మాల, మాదిగలు పూర్తిస్థాయిలో రాజ్యాంగ హక్కులు పొందలేక పోతున్నారన్నారు. పాలకులు కళ్లు తెరిచి మాల, మాదిగలకు మత స్వేచ్ఛ కల్పించి దళిత క్రైస్తవులకు ఎస్సీహోదా కల్పించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 9న హుజూర్‌నగర్‌లో జరిగే చర్చాగోష్ఠి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా రవి, జిల్లా అధ్యక్షుడు గంటజీవన్‌కుమార్, అనంతు సైదులుగౌడ్, ఏబేలురాజు, కస్తాల శ్రావణ్‌కుమార్, ఆశీర్వాదం, లాజర్, ముక్కంటి, శివ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఉదయ్‌బాబు

## వెండితెర



నవ్య నేనే రాజు నేనే మంత్రి
కిశోర్ గౌతమ్‌నంద
తేజామూవీమ్యాక్స్ జయ జానకి నాయక
అలంకార్ ఆనందోబ్రహ్మ
వీఆర్‌డీఆర్ సినిమాస్(తిరుమల) - ఫిదా
షో టైమింగ్ : ఉ-11.30, మ-2.30 సా-6.30, రాత్రి-9.30 గంటలకు..

## ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం

పెన్‌పహాడ్ : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని మండల ఫొటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం పెన్‌పహాడ్‌లో ఘనంగా జరుపుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు వైద్యాధికారి రమ్యశ్రీ చేతుల మీదుగా పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయించారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు గోపాల్దాస్ సైదులు, భూక్య కృష్ణ, రజినీభాయ్‌పటేల్, అన్నదేవర సత్యం, శేర్యాల శంకర్, మోహన్, సైదులు, వెంకన్న, ఆనంద్, మిథున్, నాగార్జున్, సుధాకర్‌రెడ్డి, చందు పాల్గొన్నారు.



పండ్లు పంపిణీ చేస్తున్న వైద్యురాలు రమ్యశ్రీ, గోపాల్దాస్ సైదులు తదితరులు

# నిఘా నీడలో 'కేజీబీవీ'

- పెన్‌పహాడ్ కస్తూరిబాగాంధీ విద్యాలయంలో 6 సీసీ కెమెరాల ఏర్పాటు
- బాలికల భద్రత భరోసాకు చర్యలు
- మెరుగుపడనున్న విద్యాబోధన



ఎస్‌ఓ గదిలో ఏర్పాటు చేసిన మానిటరింగ్ కంప్యూటర్



పెన్‌పహాడ్ :

కస్తూరిబాగాంధీ ఆశ్రమ పాఠశాలల్లో చదివే విద్యార్థినుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కేజీబీవీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో మొత్తం ఆరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటి ఏర్పాటుతో ఉన్నతాధికారుల పర్యవేక్షణ సులభతరం కావడంతోపాటు బోధనలో నాణ్యత పెరగనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. విద్యాలయాల నిర్వహణలో పారదర్శకత కోసం అమలు చేస్తున్న ఈ విధానం సత్ఫలితాలు ఇస్తోందని పాఠశాలలోని బోధనేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు.

**ప్రతి కదలికపై మూడో కన్ను !**

పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు మొత్తం 147 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాల విధానాన్ని ఏర్పాటు చేశారు. విద్యాలయం ప్రధాన ద్వారం,



కస్తూరిబాగాంధీ ఆశ్రమ పాఠశాల

వరండా, వంటగది, పాఠశాల ఆవరణంతా కనిపించేలా మొత్తం ఆరు సీసీ కెమెరాలను ప్రత్యేకాధికారి గదిలో ఏర్పాటు చేసిన మానిటరింగ్‌కు అనుసంధానం చేశారు. దీంతో కేజీబీవీలోకి వచ్చివెళ్లే వారి వివరాలు, పాఠశాల నిర్వహణ తీరుపై నిఘా ఉంటుంది. ఆకతాయిలు, రాత్రి వేళలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరించిన ప్రతిఒక్కరి కదలికలను వెంటనే గమనించేందుకు ఈ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

### మాలో భయం పోయింది



సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాక విద్యార్థినులకు భయమనేది పోయింది. చదువు విషయంలో క్రమశిక్షణ పెరిగింది. విద్యార్థినులు పోట్లాడుకున్నా.. వెంటనే సీసీ కెమెరాల్లో టీచర్లకు కనిపిస్తోంది. వంట చేసే వారు సైతం నిర్లక్ష్యం చేసిన ఎస్‌ఓకు తెలిసిపోతుంది. ఈ విధానం చాలా బాగుంది.

– గౌతమి, 10వ తరగతి విద్యార్థిని

### బాధ్యత పెరిగింది

బాలికా విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. కేజీబీవీల్లో ఇటీవల సీసీ కెమెరాలు అమర్చారు. దీంతో టీచర్ల బాధ్యత కూడా మరింత పెరిగింది. సీసీ కెమెరాల ఏర్పాటుతో భద్రత విషయంలో భయం పోయింది. ప్రతిఒక్కరూ పారదర్శకంగా వ్యవహరిస్తున్నారు.

– భాగ్యలక్ష్మి, ఇన్‌చార్జి ఎస్‌ఓ, పెన్‌పహాడ్

**నెల రోజుల సమాచారం నిక్షిప్తం...**

బాలికలకు భద్రత భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేజీబీవీలో సీసీ కెమెరాలు వల్ల నెల రోజుల పాటు రికార్డు అయిన దృశ్యాలు భద్రంగా ఉంటాయి. సీసీ కెమెరాలు అమర్చడం వల్ల విద్యార్థుల్లో భద్రతపై అపోహలు తొలగిపోయి. క్రమశిక్షణ భావం పెరిగిందని బోధనేతర సిబ్బంది చెబుతున్నారు.

## న్యూస్‌బాక్స్

### కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న స్పందన సేవాసంస్థ సభ్యులు

సూర్యాపేట : స్పందన సేవాసంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17, 18వ తేదీల్లో ఉచిత చిల్డ్రన్స్ హార్ట్ చెకప్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు వి.వి.రామయ్య తెలిపారు. శనివారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో క్యాంప్ కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్థ ఇప్పటి వరకు అవయవదానం, వికలాంగులకు క్యాంపులు నిర్వహించిందన్నారు. సంస్థ అనుమతి లేకుండా ట్రెజరర్‌గా ఉన్న హీరో షోరూం యాజమాని రాచర్ల కమలాకర్ షోరూం పేరిట బ్రోచర్లు విడుదల చేయడాన్ని సభ్యులమంతా ఏకగ్రీవంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరి కోటయ్య, గుండా రమేష్, మిట్టకోల కోటయ్య, జగ్గారావు, గుండా వెంకటప్పయ్య, తాటి పాండురంగం, బైరు రమేష్ ఉన్నారు.

### భూసారాన్ని బట్టి ఎరువులు వాడాలి



పెన్‌పహాడ్ : భూసారాన్ని బట్టి నత్రజని, భాస్వరం, పొటాష్, జింక్ నిచ్చే రసాయన ఎరువులను సమతుల్యంగా వాడుకోవాలని సికింద్రాబాద్‌కు చెందిన లయోలా కళాశాల విద్యార్థులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని రంగినేని విజయ్‌కుమార్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి వరినాట్లు వేసి రైతులతో చర్చించి పలు అంశాలను తెలుసుకున్నారు. పలు విషయాలపై సూచనలు, సలహాలు తెలిపారు. వరినాటు వేసే విధానంలో మెళకువలను తెలియజేస్తూ నాటి చూపించారు. ఈ కార్యక్రమంలో అపర్ణ, వినిత, ప్రజ్ఞ, స్రవంతి, జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూ



పేరు : వెంకటేశ్వర్లు
అంశం : ప్రజా పంపిణీ వ్యవస్థ
హోదా : తహసీల్దార్

ఆత్మకూర్(ఎస్) :

ప్రశ్న :మండలంలో ప్రజాపంపిణీ వ్యవస్థ ఎలా ఉన్నది.?

జవాబు : బాగానే ఉంది. ప్రజాపంపిణీ ద్వారా వచ్చిన సరుకులను ప్రజలకు సక్రమంగానే అందిస్తున్నాం.

ప్రశ్న : మండలంలో ఎన్ని రేషన్‌షాపుల ఉన్నాయి.?

జవాబు : మండలంలో మొత్తం 32 రేషన్ షాపులు ఉన్నాయి.

ప్రశ్న : మండలంలో ఏమైనా డీలర్ పోస్టులు ఖాళీ ఉన్నాయా.?

జవాబు : మండలంలో అన్ని షాపులకు డీలర్లు ఉన్నారు. ఖాళీలు లేవు.

ప్రశ్న : మండంలోని ఎన్ని రేషన్‌కార్డులు ఉన్నాయి.?

జవాబు : మండల వ్యాప్తంగా 15,179 కార్డులు ఉన్నాయి.

ప్రశ్న : రేషన్ షాపుల ద్వారా ఏయే సరుకులు అందిస్తున్నారు.?

జవాబు : ప్రతి వ్యక్తికి రూపాయికి కిలో చొప్పున 6 కిలోల బియ్యం, కార్డుకు లీటర్ కిరోసిన్, అంత్యోదయ కార్డుకు బియ్యంతోపాటు అరకిలో చక్కెర అందిస్తున్నాం.



## ఆత్మకూర్(ఎస్)లో మోస్తరు వర్షం

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు చిరుజల్లులు కురిశాయి. మండల కేంద్రంతో పాటు నెమ్మికల్, దాచారం, ఏనుబాముల, గట్టికల్, పాతసూర్యాపేట, నశింపేట తదితర గ్రామాల్లో మోస్తరు వర్షం కురిసింది. ఉదయం 8 గంటల నుంచి జల్లులు కురవడంతో వ్యవసాయ పనులకు వెళ్లేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాగా వర్షం పడుతుండడంతో మెట్టపంటల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.






## మాదిరి ప్రశ్నలు

1. రుగ్వేద కాలంలో ఆర్థిక ప్రామాణిక సంపదగా పరిగణించిన జంతువు ఏది?
   1) గుర్రం 2) ఆవు
   3) ఏనుగు 4) మేక
2. ఆర్య సంస్కృతిలో ఉండి, దాని నుంచి వెళ్లిపోయిన వారిని ఏమంటారు?
   1) విప్రవినోదులు
   2) అదండ్యులు 3) మ్లేచ్ఛులు
   4) రత్నిన్‌లు
3. బుగ్గరామలింగేశ్వరాలయం ఎక్కడ ఉంది?
   1) తాడిపత్రి (అనంతపురం)
   2) ఒంటిమిట్ట (కడప)
   3) గూడూరు (నెల్లూరు)
   4) పానగల్లు (నల్లగొండ)
4. 'ఎద్దులతో భూమిని దున్నడాన్ని' దేనిలో వివరించారు?
   1) శతపథ బ్రాహ్మణం
   2) ఐతరేయ బ్రాహ్మణం
   3) ఛాందోగ్య ఉపనిషత్తు
   4) జైమినీయ ఉపనిషత్తు
5. విజయనగర సామ్రాజ్య స్థాపనకు కారకుడైన విద్యారణ్య స్వామి ముఖచిత్రం ఉన్న దేవాలయం ఏది?
   1) ఛాయాసోమేశ్వరాలయం(పానగల్లు)
   2) అలుమేలుమంగ ఆలయం (తిరుచానూరు)
   3) విరూపాక్షాలయం (హంపి)
   4) వీరభద్రాలయం (లేపాక్షి)
6. కింది వాటిలో 'వేదాంతాలు' అని వేటిని అంటారు?
   1) అరణ్యకాలు 2) షట్‌దర్శనాలు
   3) ఉపవేదాలు 4) ఉపనిషత్తులు
7. 'మీనాబజార్'ను ఏర్పాటు చేసిందెవరు?
   1) బాబర్ 2) హుమాయూన్
   3) అక్బర్ 4) జహంగీర్
8. 'హవ్యవాహనుడు' అని ఏ దేవుడిని పిలుస్తారు?
   1) అగ్ని 2) ఇంద్రుడు
   3) వరుణుడు 4) బ్రహ్మ
9. ఉర్దూ ఆది కవి ఎవరు?
   1) ఫిరదౌసీ 2) అమీర్ ఖుస్రూ
   3) జియావుద్దీన్ బదౌనీ
   4) ఖాఫీఖాన్
10. గజల్ అనే పదానికి ఆధారమైన 'గజాల్' అంటే టర్కీ భాషలో ఏమని అర్థం?
    1) కోకిల 2) జింక
    3) గుర్రం 4) నెమలి
11. అరబ్బుల రాక ఫలితంగా భారత్‌లోకి ప్రవేశించిన వైద్య విధానం ఏది?
    1) ఆక్యుపంక్చర్
    2) అల్లోపతి 3) హోమియోపతి
    4) యునాని
12. కింది వాటిలో సరైన జత ఏది?
    1) సంగీత రత్నాకరం – శార్ఙ్గదేవుడు
    2) మాన్‌సింగ్ – మనకుతుబల
    3) మానస కవి – రాగతరంగిణి
    4) పైవన్నీ సరైనవే
13. కింది వారిలో సంగీతకారులైన దంపతులు ఎవరు?
    1) జహంగీర్, మెహరున్నీసా
    2) హుమాయూన్, హమీదాబేగం
    3) ఇబ్రహీం కులీకుతుబ్‌షా, భగీరథీదేవి
    4) బాజ్ బహదూర్, రూపమతి
14. 'మాహిష్మతి' రాజధాని ఏ జనపదానిది?
    1) అవంతి 2) అంగ
    3) కాశీ 4) కాంభోజ
15. అమీర్ ఖుస్రూ ప్రారంభించిన నూతన సంగీత ప్రక్రియ ఏది?
    1) తుమ్రీ 2) యక్షగానం
    3) కవాలీ 4) జావళీ
16. భారతదేశ సంస్కృతికి రాజధాని ఏది?
    1) మథుర 2) వారణాసి
    3) తిరుపతి 4) ఉజ్జయిని
17. 'హ్యూమన్ కంప్యూటర్' అని ఎవరిని పిలుస్తారు?
    1) కార్నేలియా సోరాబ్జీ
    2) లీలా శాంసన్ 3) శకుంతలాదేవి
    4) సుధారఘునాథన్
18. రొట్టెల పండుగను ఎక్కడ నిర్వహిస్తారు?
    1) నెల్లూరు
    2) అనకాపల్లి 3) తాడేపల్లిగూడెం
    4) దురాజ్‌పల్లి
19. 'ఇండియన్ మాఖియవెల్లి' అని ఎవరిని పిలుస్తారు?
    1) సముద్రగుప్తుడు
    2) కౌటిల్యుడు 3) కాళిదాసు
    4) విశాఖదత్తుడు
20. కింది వాటిలో సరైన జత ఏది?
    1) మల్లిమస్తాన్ బాబు – పర్వతారోహకుడు
    2) దూబగుంట రోశమ్మ – సారా వ్యతిరేక ఉద్యమం
    3) కె. విశ్వనాథ్ – చలనచిత్ర రంగం
    4) పైవన్నీ సరైనవే
21. 'అయోధ్య' ఏ నదీ తీరంలో ఉంది?
    1) నర్మద 2) గోమతి
    3) సరయు 4) తపతి
22. 'కురుక్షేత్రం' ఏ రాష్ట్రంలో ఉంది?
    1) హరియాణా
    2) రాజస్థాన్ 3) బిహార్
    4) గుజరాత్
23. పత్తిని చూసి 'భారతదేశ చెట్లపై ఉన్ని పెరుగుతుంది' అని పేర్కొన్న గ్రీక్ వాసి ఎవరు?
    1) అలెగ్జాండర్
    2) నియార్కస్ 3) ఏరియన్
    4) సెల్యూకస్ నికేటర్
24. పిల్లలమర్రి(మర్రిచెట్టు) పర్యాటక కేంద్రం ఎక్కడ ఉంది?
    1) చౌటుప్పల్ 2) మహబూబ్‌నగర్
    3) కాళేశ్వరం 4) ఆలేరు
25. జైనమత ఐదో తీర్థంకరుడు సుమతినాథ చిహ్నం ఏది?
    1) బైరి పక్షి 2) క్రౌంచ పక్షి
    3) కోతి 4) మేక
26. ఖురాన్‌ను తన సింహాసనంపై ఉంచి రాజ్యపాలన చేసిన వారెవరు?
    1) మొదటి బుక్కరాయలు
    2) శ్రీకృష్ణ దేవరాయలు
    3) రెండో దేవరాయలు
    4) సాళువ నరసింహరాయలు
27. భారత జాతీయ పతాకాల తయారీకి ప్రభుత్వ అనుమతి పొంది, వాటిని ఎక్కడ తయారు చేస్తున్నారు?
    1) జైపూర్ (రాజస్థాన్)
    2) పోచంపల్లి (తెలంగాణ)
    3) పొందూరు (ఆంధ్రప్రదేశ్)
    4) హుబ్లీ (కర్ణాటక)
28. శ్రీ వైష్ణవ మత స్థాపకుడు ఎవరు?
    1) పుండరీకాక్షుడు
    2) యమునాచార్యులు
    3) రామమిత్రుడు 4) నాదముని
29. కింది వాటిలో సరైన జత ఏది?
    1) మొదటి నరసింహదేవుడు – కోణార్క్ సూర్య దేవాలయం
    2) షేక్ చినమౌలానా – నాదస్వరం
    3) సారంగదేవుడు – సంగీత రత్నాకరం
    4) పైవన్నీ సరైనవే
30. 'హైకూ' అనే ఆధునిక తెలుగు కవిత్వ ప్రక్రియ ఏ భాష నుంచి దిగుమతి అయింది?
    1) ఫ్రెంచ్ 2) రష్యన్
    3) జపనీస్ 4) జర్మన్
31. 'కనకపు నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) కూర్గ్ 2) ముల్తాన్
    3) రామేశ్వరం 4) శ్రీనగర్
32. 'పాటలీపుత్రం' నగర నిర్మాత ఎవరు?
    1) బింబిసారుడు
    2) బిందుసారుడు 3) అజాత శత్రువు
    4) ఉదయనుడు
33. 'మధుర భక్తి' అని ఎవరి భక్తి మార్గానికి పేరు?
    1) వల్లభాచార్యుడు 2) చైతన్యుడు
    3) రామానందుడు 4) నింబార్కుడు
34. 'ఒంటెల సంత' జరిగే ప్రాంతం ఏది?
    1) పుష్కర్ 2) జైపూర్
    3) జోద్‌పూర్ 4) ఉదయ్‌పూర్
35. కన్నడంలో రామాయణం రాసిందెవరు?
    1) చామరసు
    2) శ్రీధరదేవుడు 3) భట్టలంకదేవుడు
    4) కుమార వ్యాసుడు
36. గజనీ మహమ్మద్‌తో పాటు భారతదేశానికి వచ్చిన వ్యక్తి ఎవరు?
    1) ఫెరిస్టా 2) ఇబన్ బతూతా
    3) ఆల్‌బెరూనీ 4) అమీర్ ఖుస్రూ
37. కింది వాటిలో సరైన జత ఏది?
    1) తిగావా – విష్ణు దేవాలయం
    2) శ్రావణ బెళగొళ – బాహుబలి విగ్రహం
    3) మహాబలిపురం – పంచ పాండవ రథాలు
    4) పైవన్నీ సరైనవే
38. పండిట్ జస్రాజ్ ఏ రంగానికి చెందినవారు?
    1) వైద్యం 2) సంగీతం
    3) సాంకేతికం 4) నృత్యం
39. 'న్యూమిస్ మాటిక్స్' అంటే..?
    1) సుందరంగా రాయడం
    2) శాసనాల అధ్యయనం
    3) ప్రాచీన లిపి అధ్యయనం
    4) నాణేల అధ్యయనం
40. 'పట్టు నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) సూరత్ (గుజరాత్)
    2) భాగల్పూర్ (బిహార్)
    3) తంజావూరు (తమిళనాడు)
    4) భువనేశ్వర్ (ఒడిశా)
41. 'నలంద' అంటే..?
    1) అమృతాన్నిచ్చేది
    2) జ్ఞానాన్ని ఇచ్చేది 3) ఆదుకునేది
    4) అజ్ఞానాన్ని అణిచివేసేది
42. కాశీని కట్నంగా పొందిన రాజెవరు?
    1) బింబిసారుడు
    2) మహా పద్మనందుడు
    3) చంద్రగుప్త మౌర్యుడు
    4) పురుషోత్తముడు
43. ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
    1) సంతూర్
    2) వయోలిన్ 3) షెహనాయ్
    4) తబలా
44. లోక్‌సభకు ఎన్నికైన తొలి భారతీయ సినీ నటుడు?
    1) కైకాల సత్యనారాయణ
    2) అమితాబ్ బచ్చన్
    3) రేలంగి వెంకట్రామయ్య
    4) కొంగర జగ్గయ్య
45. సరైన జత ఏది?
    1) బైశాఖి – పంజాబ్
    2) ఓనం – కేరళ
    3) దాండియారాస్ – గుజరాత్
    4) పైవన్నీ సరైనవే
46. సీతాకోక చిలుకల పార్కు ఎక్కడ ఉంది?
    1) శ్రీనగర్ 2) బెంగళూరు
    3) కటక్ 4) లక్నో
47. 'సాంఖ్య దర్శనాన్ని' సూత్రబద్ధం చేసిందెవరు?
    1) కపిలుడు 2) బాదరాయణుడు
    3) జైమిని 4) గౌతముడు
48. 'ఎయిర్ ఇండియా' నినాదం ఏది?
    1) సత్యం, శివం, సుందరం
    2) మీ జీవితం ఆనంద భరితం
    3) మీ సౌధం, ఆకాశంలో
    4) మీరే మా ప్రపంచం
49. 'భారతరత్న పతకం' ఏ ఆకు రూపంతో ఉంటుంది?
    1) గులాబీ ఆకు
    2) వేప ఆకు 3) మామిడి ఆకు
    4) రావి ఆకు
50. అశ్వమేధ యాగానికి సిద్ధం చేసిన అశ్వాన్ని ఏమంటారు?
    1) గోమట్ 2) చరమ
    3) దద్రీక 4) అధివస
51. డోనా గంగూలీ ఏ నృత్యంలో ప్రసిద్ధి?
    1) భరతనాట్యం
    2) కూచిపూడి 3) కథక్
    4) ఒడిస్సీ
52. వేదకాలంలో గోదాన వ్రతం ఏ దేవతా ప్రార్థనతో ప్రారంభమయ్యేది?
    1) పూష 2) ఇంద్ర
    3) వరుణ 4) సోముడు
53. జ్ఞానీ జైల్‌సింగ్ స్మారక స్థలం పేరు?
    1) ఏక్తాస్థల్ 2) సమతాస్థల్
    3) శక్తిస్థల్ 4) విజయ్‌ఘాట్
54. భారతదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి వచ్చిన తొలి వ్యక్తి ఎవరు?
    1) ఫ్రాన్సిస్ జేవియర్
    2) సెయింట్ థామస్
    3) ఇట్నీషియేస్ లయోలా
    4) మార్టిన్ లూథర్
55. 'మానవ మాత్రులచే నిర్మించినది కాదేమో..' అని ఫాహియాన్ దేన్ని చూసి అన్నాడు?
    1) సారానాథ్ స్థూపం
    2) దశావతార దేవాలయం
    3) పాటలీపుత్రం
    4) నలంద విశ్వవిద్యాలయం
56. పురాణాల ప్రకారం 'అనసూయ' ఎవరి భార్య?
    1) వశిష్టుడు 2) భరద్వాజ
    3) వామదేవుడు 4) అత్రి
57. ఎన్‌సీఈఆర్‌టీ చిహ్నంలో ఉన్న పక్షి ఏది?
    1) నెమలి 2) చిలుక
    3) పావురం 4) హంస
58. అంజాద్ అలీఖాన్ ఏ వాయిద్యంలో నిపుణుడు?
    1) వీణ 2) సరోద్
    3) నాదస్వరం 4) తబలా
59. కింది వాటిలో సరైన జత ఏది?
    1) గోల్‌గుంబజ్ – బీజాపూర్
    2) ఈడెన్ గార్డెన్స్ స్టేడియం – కోల్‌కతా
    3) పొగాకు పరిశోధన కేంద్రం – రాజమండ్రి
    4) పైవన్నీ సరైనవే
60. ఢిల్లీలో ఉన్న 'అందమైన క్రీడా మైదానం ఏది?
    1) చిదంబర స్టేడియం
    2) చినస్వామి స్టేడియం
    3) వాంఖేడే స్టేడియం
    4) ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 3 | 3) 1 | 4) 1 | 5) 3 |
| 6) 4 | 7) 2 | 8) 1 | 9) 2 | 10) 2 |
| 11) 4 | 12) 4 | 13) 4 | 14) 1 | 15) 3 |
| 16) 2 | 17) 3 | 18) 1 | 19) 2 | 20) 4 |
| 21) 3 | 22) 1 | 23) 4 | 24) 2 | 25) 2 |
| 26) 3 | 27) 4 | 28) 4 | 29) 4 | 30) 3 |
| 31) 2 | 32) 3 | 33) 2 | 34) 1 | 35) 4 |
| 36) 3 | 37) 4 | 38) 2 | 39) 4 | 40) 2 |
| 41) 2 | 42) 1 | 43) 3 | 44) 4 | 45) 4 |
| 46) 2 | 47) 1 | 48) 3 | 49) 4 | 50) 3 |
| 51) 4 | 52) 1 | 53) 1 | 54) 2 | 55) 3 |
| 56) 4 | 57) 4 | 58) 2 | 59) 4 | 60) 4 |

# At what time will they meet?


N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

## Model Questions

***Directions (Q.No. 1-5): What approximate value should come in place of question mark (?) in the following questions?***

**1.** $(\sqrt{8} \times \sqrt{8})^{(1/2)} + (9)^{(1/2)} = (?)^3 + \sqrt{8} - 340$
a) 7 b) 19 c) 18
d) 9 e) 22

**2.** (19.97% of 781) + ? + (30% of 87) = 252
a) 40 b) 50 c) 25
d) 70 e) 80

**3.** $(17.85)^2 \times 6.05 + (43.02)^2 \times 7.49 = ?$
a) 15810 b) 18728
c) 16728 d) 14728
e) 12728

**4.** $(15 \times 0.40)^4 \div (1080 \div 30)^4 \times (27 \times 8)^4 = (3 \times 2)^{?+5}$
a) 8 b) 3 c) 12
d) 16 e) None of these

**5.** (789.689 ÷ 25)% of 2160 = ? + 180.892
a) 548 b) 505 c) 620
d) 590 e) 420

***Directions (Q.No. 6 - 10): Study the following table and answer the questions given below it.***

**Production of kid's garments by six major Companies (in tonnes)**

| Month/ Companies | A | B | C | D | E | F |
|---|---|---|---|---|---|---|
| Jan | 169 | 140 | 120 | 310 | 180 | 137 |
| Feb | 177 | 140 | 122 | 318 | 179 | 162 |
| Mar | 188 | 135 | 130 | 320 | 160 | 173 |
| April | 187 | 146 | 130 | 326 | 167 | 180 |
| May | 185 | 145 | 128 | 327 | 150 | 178 |

**6.** In which month the unit E has a contribution of approximately 15% in the total kid's garments production?
a) May b) March
c) April d) January
e) None of these

**7.** Which of the following units shows continuous increase in production of kid's garments over months?
a) A b) E c) D
d) F e) None of these

**8.** In the case of Unit B, in which of the following pairs of months the production of kid's garments was equal?
a) January, March







b) March, April
c) April, May
d) January, February
e) None of these

**9.** In the month of March, how many companies have a share of more than 25% of the total production of kid's garments?
a) One b) Three
c) Two d) Four
e) None

**10.** What was approximate percentage decrease in garments production of unit E in March as compared to January?
a) 8 % b) 10%
c) 15% d) 18%
e) None of these

***Directions (Q.No.11-15): Study the following graph carefully to answer the questions that follow.***




**11.** In which year was the difference between the students enrolled in B.Ed. and B. Tech. third highest?
a) 2005 b) 2006
c) 2008 d) 2009
e) 2010

**12.** What was the percentage increase in number of students enrolled in B. Tech. in the year 2008 as compared to previous year?
a) 150% b) 250%
c) 450% d) 350%
e) None of these

**13.** Number of students enrolled in B.Ed. in the years 2005 and 2009 together was approximately, what percentage of the total number of students enrolled in Medical over all the years together?
a) 32% b) 37%
c) 42% d) 46%
e) 29%

**14.** What was the average number of the students enrolled in B. Tech. over all the years together?
a) 400 b) 1600
c) 1800 d) 900
e) None of these

**15.** What was the respective ratio between the number of students enrolled in Medical in the year 2010 and the number of students enrolled in B.Ed. in the year 2007?
a) 7 : 8 b) 8 : 5
c) 5 : 8 d) 7 : 9
e) None of these

***Directions (Q.No. 16-20): Study the following information carefully and answer the given questions.***

There are certain number of students studying in a school. In a survey it is found that 45.6% of total number of students like tea. 12.8% of total number of students like cold drink. 84.4% of total number of students like milk. 7% of students do not like any drink. 3.6% students like tea and cold drink. 10.2% of total students like cold drink and milk. 38.6% of total students like tea and milk. 2.6% students like all three drinks. Number of students who do not like any drinks is 35.

**16.** What is the number of students who like only milk?
a) 204 b) 180 c) 193
d) 191 e) 229

**17.** What is the number of students who like both tea and cold drink but don't like milk?
a) 5 b) 8 c) 13
d) 12 e) 18

**18.** What is the number of students who like exactly two drinks out of the given three options?
a) 221 b) 223 c) 227
d) 229 e) 231

**19.** What is the number of students who like at least one drink?
a) 455 b) 465
c) 475 d) 485
e) 500

**20.** What is the number of students who like at least two drinks?
a) 232 b) 234
c) 236 d) 238
e) 240

**21.** Two stations P & Q are 110 km apart on a straight line. One train starts from P at 8 a.m. and travels towards Q at 40 kmph. Another train starts from Q at 10 a.m. and travels towards P at 50 kmph. At what time will they meet?
a) 8.30 a.m. b) 8.30 p.m.
c) 10.20 a.m. d) 10.20 p.m.
e) None of these

## Key & Solutions

**1.** $8^{1/2} + 9^{1/2} = ?^3 + \sqrt{8} - 340$
$3 + 340 = ?^3$
$343 = ?^3$
$? = 7$ ***Ans: a***

**2.** $\frac{20}{100} \times 781 + ? + \frac{30}{100} \times 87 = 252$
$156 + ? + 26 = 252$
$? = 70$ ***Ans: d***

**3.** $18^2 \times 6 + 43^2 \times 7.5 = ?$
$324 \times 6 + 1849 \times 7.5 = ?$
$? = 15811 \cong 15810$ ***Ans: a***

**4.** $\frac{6^4}{36^4} \times \left(3^3 \times 2^3\right)^4 = 6^{?+5}$
$\frac{6^4}{6^8} \times 6^{12} = 6^{?+5} \Rightarrow 6^8 = 6^{?+5}$
$\therefore\ ? = 8 - 5 \Rightarrow 3$ ***Ans: b***

**5.** $\frac{800}{25} \times \frac{1}{100} \times 2160 = ? + 181$
$8 \times 86 = ? + 181$
$688 = 181 + ?$
$? = 507 \cong 505$ ***Ans: b***

**6.** In April:
$= \frac{167}{187 + 146 + 130 + 326 + 167 + 180} \times 100$
$= \frac{167}{1136} \times 100 \cong 15\%$ ***Ans: c***

**7.** For Only 'D' continuous increment available. ***Ans: c***

**8.** In January & February, kid's garments production is equal. ***Ans: d***

**9.** Total production in March = 188 + 135 + 130 + 320 + 160 + 173 = 1106
25% ⇒ ¼ × 1106 = 277
Only company 'D' has more than 277 ***Ans: a***

**10.** Required % $= \frac{180 - 160}{180} \times 100\%$
= 11.11% ***Ans: e***

**11.** In 2005,
Difference = 250 – 200 = 50
In 2006,
Difference = 250 – 150 = 100
In 2007,
Difference = 400 – 100 = 300
In 2008,
Difference = 350 – 200 = 150
In 2009,
Difference = 400 – 300 = 100
In 2010,
Difference = 500 – 250 = 250 ***Ans: c***


**12.** Req.% $= \frac{350 - 100}{100} \times 100 = 250\%$ ***Ans: b***

**13.** Req.% $= \frac{250 + 300}{150 + 300 + 250 + 200 + 450 + 350} \times 100$
$\cong 32\%$ ***Ans: a***

**14.** Required average
$= \frac{200 + 250 + 100 + 350 + 400 + 500}{6}$
$= \frac{1800}{6} = 300$ ***Ans: e***

**15.** Medical (2010) : B. Ed (2007) = 350 : 400
7 : 8 ***Ans: a***

**16.** Number of students who do not like any drink = 7% ⇒ 35
Total students ⇒ 100%
$\Rightarrow 35 \times \frac{100}{7} = 500$




No. of students who only like milk = 191 ***Ans: d***

**17.** Students who only like tea and cold drink = 5 ***Ans: a***

**18.** Students, exactly like two drinks = 180 + 38 + 5 = 223 ***Ans: b***


**19.** Students, who like at least one drink = 30 + 5 + 13 + 8 + 38 + 180 + 191 = 465 ***Ans: b***

**20.** Students who like at least two drink = 5 + 38 + 13 + 180 = 236 ***Ans: c***

**21.**
P —— 110km —— Q
8am, 40kmph → ← 10am, 50kmph

Up to 10 a.m. train from Q did not start, train from 'P' already travels 2 × 40 = 80 km
∴ Remaining distance = 30 km
time $= \frac{30}{40 + 50} = \frac{30}{90} = \frac{1}{3}$ hours
= 20 min
∴ They meet at 10:20 a.m. ***Ans: c***

**దారి చూపండి**



ఇక్కడ వస్తున్న వ్యక్తి జపనీస్ కరెన్సీ సింబల్ 'యెన్' నుండి బయటికి రావాలి. దారి చూపండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| E | T | I | C | H | D | A | B |
| A | L | S | A | T | O | R | I |
| B | E | E | T | I | G | E | R |
| H | S | A | P | T | L | M | A |
| D | O | L | I | H | O | C | B |
| U | F | R | G | U | A | R | B |
| C | L | O | S | M | S | N | I |
| K | U | E | N | E | P | I | T |




**కనుక్కోండి**

పక్కన పజిల్‌లో కింద ఉన్న బొమ్మల పేర్లు ఇంగ్లీషులో ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి.

**నాన్నా చెప్పవా?**


## సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉంటాయి?



భూగోళం మీది సముద్ర జలాల్లో సోడియంక్లోరైడ్‌తో సహా వివిధ లవణాలు రమారమి 50 క్వాడ్రిలియన్ టన్నులు (50 మిలియన్ బిలియన్ టన్నులు) ఉన్నట్లుగా అంచనావేశారు. సముద్ర జలాల్లోని ఉప్పునంతటినీ తీసి నేల మీద పరిచినట్లయితే అది 500 అడుగుల ఎత్తు మందం పొరగా పొందుతుంది. దీనిని బట్టి సముద్ర జలాల్లో లవణాలు ఎంతమొత్తంలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. సముద్ర జలాల్లోనే గాక మంచి నీటి వనరుల్లో కూడా లవణాలు ఎంతో కొంత మొత్తంలో ఉంటాయి. ఉదాహరణకు ఒకఘనపు అడుగు సముద్ర జలంలో సుమారు ఒక కిలో ఉప్పు ఉంటే, అంతే పరిమాణంలో తీసుకునే ఒక మంచినీటి సరస్సు తాలూకూ నీటిలో కేవలం 5 గ్రాముల ఉప్పు మాత్రమే ఉంటుంది. ఆ విధంగా ఒక మంచినీటి సరస్సులోని నీటికన్నా సముద్ర జలంలో లవణాలు 220 రెట్ల కన్నా ఎక్కువగా ఉంటాయి. అన్నట్లు భూమి ఉపరితలంలో 70 శాతం భాగాన్ని సముద్ర జలాలు ఆక్రమిస్తున్నాయి. భూగోళం మీద ఉన్న మొత్తం నీటిలో 98 శాతం దాకా నీరు సముద్రాలలోనే ఉంది. సౌర మండలంలో ఇంకే ఇతర గ్రహం మీద సముద్రాల వంటి జలరాశులు' లేవని శాస్త్రజ్ఞులు అంటున్నారు. భూమిపై తొలిసారిగా ప్రాణులు ఆవిర్భవించినది కూడా సముద్రాలలోనే కావడం విశేషం.

**మీకు తెలుసా?**

ప్రపంచంలో ఎక్కువ తీరప్రాంతం ఉన్నదేశం కెనడా



అట్లాంటిక్ సముద్రం పసిఫిక్ సముద్రంకన్నా ఉప్పగా ఉంటుంది






**గుర్తించండి**

పజిల్‌లో నాలుగు భాగాలు మిస్ అయ్యాయి. పక్కన ఇచ్చిన ఆ నాలుగు భాగాలు పజిల్‌లో ఎక్కడెక్కడ ఉండాలో గుర్తించండి

**కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి**



**జీవ**




పెంగ్విన్లు నీటిలో ఉన్న ఉప్పును వేరుచేసి తాగుతాయి

రొయ్యలు వెనక్కి ఈదుతాయి



## అంకెలు కలపండి.. రంగులు వేయండి



సూర్యాపేట I ఆదివారం I ఆగస్టు I 20 I 2017 సాక్షి

# ప్రకృతి పరిరక్షణకు పాటుపడాలి

- హరితహారంలో భాగస్వాములు కావాలి
- రాబోయే రెండేళ్లలో తెలంగాణ రాష్ట్రమంతా ఆకుపచ్చగా మారాలి
- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి పిలుపు


2వ వార్డులో మొక్కకు ట్రీగార్డును ఏర్పాటు చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

తాళ్లగడ్డ (సూర్యాపేట)

ప్రకృతి పరిరక్షణకు పాటుపడితేనే అది మనల్ని జీవితాంతం కాపాడుతోందని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధిశాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 2వ వార్డు విద్యానగర్ లో మొక్కలు నాటి ట్రీగార్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఉద్యమంలా మొక్కలు నాటాలన్నారు. ప్రస్తుత సమాజంలో మొక్కలు నాటడం చాలా అవసరమన్నారు. కొన్నేళ్లుగా మొక్కలను నరుకుతూ వస్తుండడంతో ఎడారిగా మారిపోయిందన్నారు. దానిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర సీఎం కేసీఆర్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ముఖ్యంగా పట్టణాలతోపాటు రాష్ట్రాన్ని ఓ అడవిని తలపించే విధంగా చేయాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్ గండూరి పావని ఆధ్వర్యంలో వార్డులో మొక్కలు నాటడంతో పాటు నాటిన వాటిని రక్షించేందుకు గాను సొంత ఖర్చులతో 200 ట్రీగార్డులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ చైర్మన్ వైవీ, గండూరి ప్రకాష్, కౌన్సిలర్ గండూరి పావని, ఉప్పల ఆనంద్, కొండపల్లి దిలీప్‌రెడ్డి, గండూరి సత్యనారాయణ, కోడి సైదులుయాదవ్, శ్రీధర్, మాధవరెడ్డి, లక్ష్మీకాంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క చిత్రం.. లక్ష భావాలను పలికిస్తుంది


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

**సూర్యాపేట :** ఒక్క చిత్రం లక్ష భావాలను పలికించేలా ఉంటాయని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అభివర్ణించారు. ఫొటో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం సూర్యాపేటలోని సాయిబాలాజీ ఫంక్షన్ హాల్ లో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హాజరై సంఘం జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఫొటో ప్రదర్శనను తిలకించి మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడే చిత్రాలను ఫొటోగ్రాఫర్లు తీయాలన్నారు. ఫొటోగ్రాఫర్ల సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తానని, అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇచ్చేలా చూస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ రమణాచారి, ఎమ్మెల్సీ సతీష్, మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ వట్టె జానయ్యయాదవ్, సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు గునగంటి సురేష్‌గౌడ్, శేఖర్, శంకర్, రమేష్, శ్రీనివాస్, మల్లికార్జున్, హరినాథ్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అలుగుపోస్తున్న కొమ్మాల చెరువు

**అర్వపల్లి (తుంగతుర్తి) :** మండంలోని కొమ్మాల గ్రామ గంగదేవమ్మ చెరువు వారం రోజుల నుంచి అలుగు పోస్తుంది. తాజాగా శనివారం ఉదయం నుంచి ఓ మోస్తరు వర్షం కురవడంతో ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు భారీగా చెరువులోకి చేరుతోంది. దీంతో చెరువు అలుగు ఉధృతమైంది. కాగా ఈ చెరువు కింది ఆయకట్టు రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. గంగమ్మతల్లిని పూజిస్తున్నారు. కాగా ఈ చెరువు కింద 103 ఎకరాల ఆయకట్టు సాగు కానుంది.


అలుగు పోస్తున్న కొమ్మాల గ్రామంలోని గంగదేవమ్మ చెరువు


మరో చెరువులోకి వెళుతున్న వరదనీరు

## సమస్యల పరిష్కారానికే విద్యుత్ ఫోరమ్


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఈ

**హుజూర్‌నగర్ :** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికే విద్యుత్ ఫోరమ్ ఏర్పాటు చేసినట్లు తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఫైనాన్స్ సభ్యులు కృష్ణప్రసాద్, వినియోగదారుల ఫోరమ్ సభ్యుడు అనిల్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో మాట్లాడారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేసేందుకు వినియోగదారుల ఫోరమ్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల సమస్యలపై 20 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సీహెచ్. బాలరాజు, డీఈ సంగెం వెంకటేశ్వర్లు, డీఈ టెక్నికల్ పీఆర్.శర్మ, ఏడీఈలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

**అవసరం మేరకే మోటార్లను వినియోగించాలి : ఎస్ఈ**

వ్యవసాయానికి 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నందున రైతులు అవసరం మేరకు మాత్రమే విద్యుత్ మోటార్లను వినియోగించాలని విద్యుత్ శాఖ ఎస్ఈ సీహెచ్.బాలరాజు అన్నారు. శనివారం పట్టణంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశానుసారం నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతున్నందున ప్రతిఒక్క రైతు తమ విద్యుత్ మోటార్లకు ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలన్నారు. సిబ్బందికూడా ఎల్‌టీ లైన్ల మరమ్మతులు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా ఎర్తింగ్ చేసి పనులు చేయాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం 1, 16,000ల వ్యవసాయ కనెక్షన్లు ఉండగా మరో 5 వేల కనెక్షన్లు రిలీజ్‌కు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నెల నుంచి ఇప్పటి వరకు సుమారు 11 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు రిలీజ్ చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా 2, 50,000ల గృహ, 25 వేల చిన్న తరహా, 3 వేల పరిశ్రమల కనెక్షన్లు ఉన్నాయన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండాలి

**చివ్వెంల (సూర్యాపేట) :** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాలను కలిగి ఉండాలని ట్రైనీ కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్. ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి, ఉపాధ్యాయుల వివరాలు, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రమ శిక్షణ పట్టుదలతో చదవితే దేనినైనా సాధించవచ్చునన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఆధునికంగా నిర్మించిన మోడల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు నూకల వెంకట్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి తదితరుల పాల్గొన్నారు.



### స్వామివారిని దర్శించుకున్న డాక్టర్ లక్ష్మణ్


లక్ష్మణ్‌కు స్వాగతం పలుకుతున్న అర్చకులు

**యాదగిరికొండ (ఆలేరు) :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు కారంపూడి నరసింహాచార్యులు, అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, రంగాచార్యులు, అధికారులు దోర్బల భాస్కరశర్మ, రఘు, సింహాచార్యులు పాల్గొన్నారు.

## యాదగిరికొండపై భక్తుల రద్దీ

**యాదగిరికొండ (ఆలేరు) :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం భక్తుల రద్దీపెరిగింది. దీంతో ఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఆలయ పరిసరాలు, క్యూలైన్లు, గర్భాలయం తదితర ప్రాంతాలన్నీ భక్తులతో నిండిపోయాయి. దాంతో కొండపైకి భారీ వాహనాలను అనుమతించలేదు. స్వామివారి దైవదర్శనానికి సుమారు 3 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. దాదాపు 15 వేల మంది దర్శించుకున్నారని దేవస్థానం అధికారులు పేర్కొన్నారు. ఆర్టీసీ యాజమాన్యం మూడు మినీ బస్సులను నడిపింది. దేవస్థానానికి వివిధ విభాగాల నుంచి రూ.18,00,175 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.


భక్తులతో నిండిన క్యూలైన్లు

**ఆలయంలో శ్రావణ మాస పూజలు**

**యాదగిరికొండ (ఆలేరు) :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శ్రావణ శనివారం సందర్భంగా స్వామి అమ్మవార్లకు తులసీ అర్చనను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకోవడానికి పోటీలు పడ్డారు. కార్యక్రమంలో అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.



# నేటి నుంచి ముత్యాలమ్మ జాతర

- రెండు రోజులపాటు వైభవంగా జరగనున్న ఉత్సవాలు
- జాతర నిర్వహణకు ఆలయాల వద్ద ఏర్పాట్లు పూర్తి
- పోలీసుల భారీ బందోబస్తు

**హుజూర్‌నగర్ :** తెలంగాణ రాష్ట్రంలో గుర్తింపు పొంది.. ప్రతి ఏటా శ్రావణమాసంలో హుజూర్‌నగర్‌లో రెండురోజులపాటు నిర్వహిస్తున్న ముత్యాలమ్మ (ముసలి, వయసు) జాతర పట్టణంలో ఆదివారం ప్రారంభం కానుంది. ఇందుకుగాను స్థానికంగా ఉన్న ఊరచెరువు సమీపంలోని ముత్యాలమ్మకు మొదటి రోజు, మటన్‌మార్కెట్ వీధి సమీపంలోని యూపీఎస్ వద్ద గల మూడుగుళ్ల ముత్యాలమ్మకు రెండవరోజు భక్తులు బోనాలు చెల్లించి, ప్రత్యేక పూజలతో జంతుబలిని నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. మొదటి నుంచి తెలంగాణలోనే హుజూర్‌నగర్ ముత్యాలమ్మ జాతరకు ప్రత్యేక స్థానం ఉంది. దీంతో జాతర ఉత్సవ కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు, నగరపంచాయతీ పాలకవర్గం, వివిధ శాఖల అధికారుల సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఇప్పటికే ఆయా ఆలయాల వద్ద తాగునీరు, చలువ పందిళ్లు, భారికేడ్లను ఏర్పాటు చేశారు. స్థానిక రోటరీక్లబ్, లయన్స్‌క్లబ్,వాసవీ,వనితా,వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో భక్తులకు తాగునీరు సరఫరాతోపాటు మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలోని వివిధ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, సంఘాలకు చెందిన నాయకులు ముత్యాలమ్మ జాతరకు స్వాగతం పలుకుతూ కటౌట్లను, ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తుండటంతో పట్టణం ఆసాంతం పండుగ వాతావరణం సంతరించుకుంది.


ముత్యాలమ్మతల్లి మూలవిరాట్

## ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



జాతరను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి ఆలయాలకు వెళ్లే మార్గాలను ఇప్పటికే గుర్తించి బారికేడ్లను నిర్మించాం. జాతరకు ముగ్గురు సీఐలు, 10 మంది ఎస్‌ఐలు, 100 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం.

–వి.నర్సింహారెడ్డి, హుజూర్‌నగర్ సీఐ

**హుజూర్‌నగర్ :** గరిడేపల్లి మండలం పానుగోడులో 3, 4 వార్డుల్లోని ప్రధానవీధులు గుంతలతో బురదమయంగా ఉండటం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంది.


ఫొటో పంపిన వారు : వేణు, పానుగోడు

## వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9603158840

# ఇళ్లను నిరుపేదలకు పంచాలి

**హుజూర్‌నగర్ :** పట్టణ పరిధిలోని ఫణిగిరి గట్టు వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన మోడల్ కాలనీ నివాసాలను నిరుపేదలకు పంపిణీ చేయాలని పీఏసీఎస్ వైస్ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో గృహ నిర్మాణ మంత్రిగా ఉన్న స్థానిక ఎంఎల్‌ఏ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిరుపేదలకు సొంతింటి కల నిజం చేసేందుకు రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా మోడల్ కాలనీ నిర్మాణం చేపట్టాడన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం మోడల్ కాలనీకి నిధులు మంజూరు చేయకుండా అసంపూర్తిగా వదిలేయడంతో నిరుపయోగంగా మారాయన్నారు. పట్టణంలో అనేక మంది ఇండ్లు లేని పేదలు ఉన్నందున వెంటనే వారికి నిర్మాణం పూర్తయిన నివాసాలను పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మన్సూర్‌అలీ, సుతారి వేణుగోపాల్, ఎండి.అజీజ్‌పాషా, గొట్టె రామయ్య, గల్లా వెంకటేశ్వర్లు, ఎం.సత్యనారాయణ, బాచిమంచి గిరిబాబు, ఎం.ఎ.మజీద్, వెంకటరెడ్డి, శివరాం, బెంజిమన్, బిక్కన్‌సాబ్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న గురవయ్యగౌడ్

## న్యూస్ బాక్స్

### టీ మాస్ ఫోరం సభను విజయవంతం చేయాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

**హుజూర్‌నగర్ :**

జిల్లా కేంద్రమైన సూర్యాపేట పబ్లిక్ క్లబ్‌లో నేడు జరిగే టీ మాస్ ఫోరమ్ సభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి శీతల రోషపతి కోరారు. శనివారం స్థానికంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని సకల జనుల సమస్యల పరిష్కారం కోసం, సామాజిక న్యాయం కోసం వివిధ వర్గాలతో ఏర్పాటు చేసిన ఐక్యవేదిక టీమాస్ ఫోరం అన్నారు. ఈ సభకు అన్ని వర్గాల ప్రజలు, నాయకులు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. ఈ సమావేశంలో ఎలక సోమయ్యగౌడ్, ఎల్.నర్సింహారావు, ముసంగి శ్రీను, దుర్గారావు, జయకృష్ణ, అంజయ్య, రామన్న, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### నేరేడుచర్ల ఎస్‌ఐగా నరేష్

**నేరేడుచర్ల :** మండల ఎస్‌ఐగా కె.నరేష్ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్‌ఐ ఇంటలిజెన్స్‌కు బదిలీ కాగా మఠంపల్లి ఎస్‌ఐగా పనిచేస్తున్న నరేష్.. బదిలీపై నేరేడుచర్లకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేస్తానని, అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌ఐ నరేష్

## వర్షానికి కూలిన గుడిసె


శ్రీనివాసపురంలో కూలిన గుడిసె

**హుజూర్‌నగర్ రూరల్ :** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని శ్రీనివాసపురంలో శనివారం ఒక గుడిసె కూలింది. గ్రామానికి చెందిన భూక్యా ధర్మ గుడిసె కూలింది. దీంతో గుడిసెలో ఉన్న గృహోపకరణాలు తడిసిపోయాయని బాధితులు వాపోయారు. తమకు ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

## మొక్కను నాటేశారు!

సాక్షి ఎఫెక్ట్..

**హుజూర్‌నగర్ రూరల్ :** హరిత హారంలో భాగంగా మండలంలోని వేపల సింగారం రహదారి వెంట పలు రకాల మొక్కలను నాటారు. కాని చనిపోయిన మొక్కల స్థానంలో నాటాల్సిన కొన్ని మొక్కలను చాలా చోట్ల నాటకుండా నిర్లక్ష్యంగా పాదుల్లో వదిలేసి వెళ్లారు. దీనిపై 'సాక్షి' దినపత్రికలో 'మొక్కేకదాని వదిలేశారు' అనే శీర్షికతో 18వ తేదీన ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు సదరు మొక్కను నాటారు.


వేపలసింగారంలో రోడ్డు వెంట నాటిన మొక్క

## లోకల్ వాయిస్

### కాల్వకు మరమ్మతులు చేపట్టాలి



**మఠంపల్లి :** వేములూరు ప్రాజెక్ట్ ఎడమ కాల్వ కట్టతోపాటు ఇరువైపులా పెరిగిన కంప చెట్లను తొలగించి మరమ్మతులు చేపట్టాలి. రిజర్వాయర్‌లో నీరు సమృద్ధిగా ఉన్నప్పటికీ ఎడమ కాల్వ బాగా లేకపోవడంతో చివరి భూములకు సాగునీరు అందడం లేదు. వెంటనే మరమ్మతులు చేపట్టాలి.

క్రిష్ణయ్య, రైతు, బక్కమంతులగూడెం

### హెచ్చరిక బోర్డులు పెట్టాలి



**మఠంపల్లి :** మఠంపల్లి నుంచి జాన్‌పాడ్‌కు వెళ్లే డబుల్ రోడ్డులో మూలమలుపుల వద్ద హెచ్చరిక, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. రాత్రి సమయాల్లో వాహనదారులకు మూలమలుపులు అర్థం గాక ప్రమాదాలు జరుగుతున్నాయి.

-హొందానాయక్, మంచ్యాతండా

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

## వెండితెర



సాయిబాబా: నేనే రాజు నేనే మంత్రి
సెల్: 9848698465
శ్రీనివాస : జయ జానకి నాయక
సెల్: 08683–241083



### ఆదమరిచారో.. అంతే సంగతులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రధాన రహదారిపై రామకృష్ణ హోటల్ ఎదురుగా ఏర్పడిన భారీ గుంతలో వర్షపు నీరు చేరి ప్రమాదకరంగా ఉండటంతో ప్రయాణీకులకు హెచ్చరికగా ఒక కుండీ ఏర్పాటు చేసి పాతబస్తా, చెట్టుకొమ్మను ఉంచారు.

## న్యూస్ బాక్స్

### విద్యార్థులకు కంటి పరీక్షలు

హుజూర్‌నగర్: పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 23 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. మరో ముగ్గురికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్‌పతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### జానకమ్మకు ఘన నివాళి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కోనుగంటి మధుసూదన్‌రెడ్డి నాయనమ్మ జానకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. శనివారం స్థానికంగా జరిగిన ఇష్టబంతి కార్యక్రమానికి పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై జానకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి వేముల శేఖర్‌రెడ్డి, ఎంపీపీ గొట్టెముక్కలనిర్మల, నాయకులు గంగసాని యల్లారెడ్డి, చిలకల శ్రీనివాసరెడ్డి, శాగంరెడ్డి గోపాల్‌రెడ్డి, సుతారి వేణు గోపాల్, ఆదిరెడ్డి, సైదులు, నర్సిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం



హుజూర్‌నగర్ : జెండా ఆవిష్కరిస్తున్న నాగరాజు



మఠంపల్లి : కేక్ కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

హుజూర్‌నగర్ : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం పట్టణంలోని మెగా స్టూడియో వద్ద ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు శీలం నాగరాజు జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జానీ, రాంశెట్టి రాము, మహేష్, లక్ష్మణ్, తాటి శ్రీను, హరికృష్ణ, భాను, ఉపేందర్, పూజిత, నాగరాజు, మురళి, సుధాకర్, సైదాచారి, వినయ్, నరేష్, సైదా, భాస్కర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలో మండల ఫొటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఫొటోగ్రాఫర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, సక్రియానాయక్, గోపి, లక్ష్మీకాంతం, కనకయ్య, ఆనందబాబు తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయ నిర్మాణానికి స్థల పరిశీలన



స్థలం పరిశీలిస్తున్న అధికారులు

నేరేడుచర్ల : మండలంలోని బోడలదిన్నె గ్రామ సమీపంలో నూతనంగా ఏఈఓ కార్యాలయం నిర్మాణం కోసం శనివారం అధికారులు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ఏఈఓ శ్రీనివాస్, తహసీల్దార్ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందుబాటులో వ్యవసాయ కార్యాలయాలు ఉండాలనే ఉద్దేశంతో మండలంలో నాలుగు ఏఈఓ కార్యాలయాలను మంజూరు చేసినట్లు తెలిపారు. దానిలో భాగంగా బోడలదిన్నె, కల్లూరు, నేరేడుచర్ల, దిర్శించర్ల గ్రామాలలో స్థలాన్ని పరిశీలించారు. వీరివెంట చిల్లేపల్లి వీఆర్‌ఓ హైగ్రీవప్రసాద్, బొడలదిన్నె సర్పంచ్ కొదిద విశ్వనాథం, రవీందర్‌రెడ్డిలు ఉన్నారు.

### కవర్లే.. గొడుగులై..!



వర్షంలోనే నాట్లు వేస్తున్న కూలీలు

హుజూర్‌నగర్ రూరల్ : వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన కూలీలతో వరుణదేవుడు దోబుచులాడాడు. కూలీలు నాటు వేస్తుండగా ఒక్కసారిగా వర్షం ప్రారంభం కావడంతో వారు పొలం గట్లమీదకు వచ్చారు. అలా గట్ల మీదకు రాగానే వర్షం ఆగడం.. మళ్లీ నాటుకు సిద్ధమవ్వగానే వర్షం కురవడం.. ఇలా చిలుజల్లు వారితో దోబుచులాడింది. దీంతో కూలీలంతా పాలిథీన్ కవర్లు కప్పుకుని వరినాట్లు వేశారు. ఈ దృశ్యం మండలంలోని వేపలశింగారం శివారులోని పొలాల్లో శనివారం కనిపించింది.



## Zone Guide

### ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాలలో 2017–18 విద్యా సంవత్సరానికిగాను ఓపెన్ ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని కోఆర్డినేటర్ చప్పిడి సైదులు శనివారం ఒక ప్రకటనలో కోరారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదించాలన్నారు.

### 30లోగా దరఖాస్తులు సమర్పించాలి

గరిడేపల్లి : గడ్డిపల్లి మోడల్‌స్కూల్‌లో 6 నుంచి 10వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం అర్హులైన విద్యార్థులు ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకొని అడ్మిషన్లు పొందాలని మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ ఐతరాజు సుధాకర్ శనివారం విలేకరులకు తెలిపారు. 6వ తరగతిలో 24 సీట్లు, 8వ తరగతిలో 2, 9లో 15, 10లో 15 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు.

### పీఆర్‌టీయూ మండల కమిటీ ఎన్నిక

మఠంపల్లి : పీఆర్‌టీయూ మండల కమిటీ సమావేశం శనివారం మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా అడిదల వెంకటరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా బత్తిని గోపిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా రూపావత్ బాలునాయక్, కార్యదర్శిగా గురవయ్య, మహిళ ఉపాధ్యక్షురాలిగా కవిత, మహిళా కార్యదర్శిగా మమతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటయ్య, వెంకట్రామ్, శ్రీనివాసరెడ్డి, మీరావళి, రాజశేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బ్రహ్మారెడ్డి, రవీందర్‌నాయక్, సత్యనారాయణ, వెంకటే శ్వర్లు, వసంతలక్ష్మి, మాధవి, సుజాత, సుమిత్ర, సుధాకర్‌రెడ్డి, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూ



ఎస్. వెంకటేశ్వర్లు
అంశం : విద్యుత్ ప్రమాదాలు
విద్యుత్ డీఈ



ప్రశ్న: విద్యుత్ ప్రమాదాల నివారణకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి ?

జవాబు: వ్యవసాయ, గృహ విద్యుత్ వినియోగదారులు ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్‌కు సంబంధించిన మరమ్మతులు స్వతహాగా చేయకున్నట్లయితే 98 శాతం ప్రమాదాలను నివారించవచ్చు.

ప్రశ్న: 24 గంటలు విద్యుత్ సరఫరాతో మోటార్లు కాలిపోతున్నందున ఏం చేయాలి?

జవాబు: రైతులు తమ అవసరం మేరకే విద్యుత్ మోటార్లు ఆన్ చేసి నడిపించాలి. తప్పనిసరిగా విద్యుత్ మోటార్ రన్నింగ్‌లో కొంత విడిది నిలిపివేయాలి.

ప్రశ్న: ఎల్‌టీ లైన్లు, ఇతర మరమ్మతుల నిర్వహణకు ఎవరిని సంప్రదించాలి ?

జవాబు: ఆయా గ్రామాల పరిధిలోని ఏఎల్‌ఎం, ఎల్‌ఎంలను సంప్రదించి వారి ద్వారానే మరమ్మతులు చేయించుకోవాలి.

ప్రశ్న: వర్షాకాలంలో గృహ విద్యుత్ వినియోగదారులు ఏం జాగ్రత్తలు తీసుకోవాలి?

జవాబు: వినియోగదారులు తప్పనిసరిగా తమ నివాసాలకు విద్యుత్ సరఫరాకు గాను ఎర్త్ వైరు ఏర్పాటుచేసుకోవడం వల్ల వర్షాకాలంలో జరిగే విద్యుత్ ప్రమాదాలు నివారించవచ్చు.

ప్రశ్న: గ్రామాల్లో పవర్‌డేను ఎప్పుడు ప్రారంభించనున్నారు ?

జవాబు: ఉన్నతాధికారుల ఆదేశానుసారం త్వరలోనే పవర్‌డేను ప్రారంభించి వారంలో ఒకరోజు గ్రామాల్లో విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు నిర్వహించడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద స్వచ్ఛ భారత్ తరహా కార్యక్రమాలు నిర్వహిస్తాం.





**కోదాడ : అనంతగిరి మండలం తెల్లబండ తండాలో వీధులు బురదమయంగా మారాయి. కనీసం నడవలేని పరిస్థితి. వెంటనే వీధులను బాగు చేయాలి.**

ఫొటో పంపినవారు : జి.శివాజీనాయక్, తెల్లబండతండ

### వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346214

# రోడ్లకు మోక్షం ఎప్పుడో..?

**నడిగూడెం : గ్రామీణ రహదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లు కేటాయించామని చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం వాటి ఫలాలు అందడం లేదు. దీంతో మండల రహదారులు అధ్వానంగా మారుతున్నాయి. నడిగూడెం మండల వ్యాప్తంగా ఆర్ అండ్ బీ, పీఆర్ రోడ్లు 77 కిలో మీటర్లు ఉండగా.. వాటిల్లో 39 కిలో మీటర్లు మోకల్లోతు గుంతలతో అస్తవ్యస్తంగా ఉన్నాయి.**

- అధ్వానంగా గ్రామీణ రహదారులు
- పూర్తిగా ధ్వంసమైనా పట్టించుకోని అధికారులు
- బీటీ, సీసీ రోడ్లు నిర్మించాలని ప్రజల డిమాండ్

మండలంలో ఆర్‌అండ్‌బీ రహదారులు 54 కిలోమీటర్లు, పంచాయతీ రాజ్ రోడ్లు 23 కిలో మీటర్లు ఉన్నాయి. వీటిల్లో పీఆర్ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆర్‌అండ్‌బీ రహదారులు 16 కిలోమీటర్ల మేర ధ్వంసమయ్యాయి. ప్రధానంగా నారాయణపురం నుంచి సిరిపురం మీదుగా వల్లాపురానికి వెళ్లే ప్రధాన రహదారి, కాగితరామచంద్రాపురం క్రాస్‌రోడ్డు నుంచి కరివిరాల మీదుగా చెన్నకేశ్వాపురం వెళ్లే రహదారి, శ్రీరంగాపురం నుంచి సిరిపురం, రత్నవరం నుంచి వాయిలసింగారం రహదారి, కాగితరామ చంద్రాపురం – నాయకన్‌గూడెం రహదారి, వల్లాపురం, చనుపల్లి రహదారి, కొత్తచాకిరాల, పాతచాకిరాల గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు, చనుపల్లి నుంచి త్రిపురవరం వెళ్లే రహదారిపై లోతైన గుంతలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో చినుకుపడితే ఈ రహదారులన్నీ చిత్తడిగా మారుతున్నాయి. నారాయణపురం, సిరిపురం, వల్లాపురం రహదారి మరీ అధ్వానంగా మారింది.

**తరచూ ప్రమాదాలు..**

లోతైన గుంతలు ఏర్పడడంతోపాటు కంకర తేలడంతో ఈ రహదారులపై తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు ప్రమాదాల బారిన పడుతున్నాయి. ఇటీవల వల్లాపురానికి చెందిన వెంకట్‌రెడ్డి అనే యువకుడి ద్విచక్ర వాహనం సిరిపురం రహదారిలో ఉన్న గుంతలో పడడంతో గాయాలపాలయ్యాడు. ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మండలంలో రహదారులను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

### సమస్య పరిష్కారానికి కృషి

మండల పరిధిలోని పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని రహదారుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాము.

–పల్లా శ్రీనివాస్, పీఆర్ ఏఈ



సిరిపురంలో బురద మడుగును తలపిస్తున్న రహదారి

## న్యూస్ బాక్స్

### అక్రమ లేఅవుట్లలో హద్దురాళ్ల తొలగింపు



రాళ్లను తొలగిస్తున్న సిబ్బంది

కోదాడ : అనుమతులు లేకుండా పట్టణంలో ఏర్పాటు చేసిన రెండు లే అవుట్లలో హద్దురాళ్లను శనివారం మున్సిపల్ అధికారులు తొలగించారు. పట్టణ పరిధిలోని కట్టకొమ్ముగూడెం రోడ్డులోని సర్వే నంబర్ 942లో గల భూములకు లేఅవుట్ అనుమతులు లేకపోవడంతో హద్దురాళ్లను, అందులో ఏర్పాటు చేసిన రోడ్లను తొలగించినట్లు మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సర్వే నంబర్ గల భూముల్లో ఎలాంటి క్రయవిక్రయాలు జరపరాదని, నిర్మాణాలు చేపట్టినా వాటిని కూల్చివేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీపీఓ టీఎల్ రమేష్‌కుమార్, టీపీబీఓ వి.సోమయ్య, డి.రామారావు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ప్రభుత్వం నిర్వహించాలి



రత్నవరంలో నివాళులర్పిస్తున్న నాయకులు

నడిగూడెం : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలని గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం రత్నవరంలో నిర్వహించిన సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిచారు.కార్యక్రమంలో కాసాని శ్రీను, మిర్యాల గుర్వయ్య, ఎరగాని లింగయ్య, గుండు వీరయ్య, కాసాని కాశీం, వీఎల్ఎన్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం




కోదాడ : ర్యాలీ నిర్వహిస్తున్న ఫొటో గ్రాఫర్స్



మోతె : విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఫొటోగ్రాపర్లు

**కోదాడ** : ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కోదాడలో ఫొటోగ్రాఫర్స్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ డీఎస్పీ రమణారెడ్డి హాజరయ్యారు. కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. అదే విధంగా అశోక్ నగర్‌లోని అనాథాశ్రయంలో పండ్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కోశాధికారి ఓరుగంటి శ్రీనివాసరావు, పద్మ శ్రీను, లక్ష్మణ్, ఎస్ఎస్ శ్రీను, వర్మ, నరేష్,, సప్తగిరి, దస్తగిరి, లక్ష్మణ్, వెంకట్, అమరనాథ్, వీరస్వామి, రాంబాబు, సాంబశివరావు, బాబు, కుడుముల సైదులు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు పండ్ల పంపిణీ**

**మోతె** : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో శనివారం ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఫొటోగ్రాపర్స్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫొటోగ్రాపర్ల సంఘం మండల అధ్యక్షుడు కాంపాటి జానయ్య మాట్లాడారు. రోజురోజుకు మారుతున్న సమాజంలో భారతదేశం సాంస్కృతిని ప్రపంచ దేశాలకు విస్తరింపచేయడం ఫొటోగ్రాపర్ల బాధ్యతన్నారు. దేశ సంస్కృతిని కాపాడే రీతిలో ఫొటోలను చిత్రీకరించాలని సూచించారు.

### 'ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి'

**నడిగూడెం** : మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు సమయపాలన పాటించడంలేదని మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ జలీల్ శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇష్టారాజ్యంగా పాఠశాలలకు వెళ్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

### ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**నడిగూడెం** : మండల కేంద్రంలోని ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియెట్ అడ్మిషన్లను వచ్చే నెల 4వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని అధ్యయన కేంద్రం కో ఆర్డినేటర్ జి.వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

## న్యూస్‌బాక్స్

### టీడీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నూరొద్దీన్



**నడిగూడెం :** మండల కేంద్రానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు షేక్ నూరొద్దీన్‌ను ఆ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసినట్లు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లం మల్లయ్య యాదవ్ శనివారం తెలిపారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నూరొద్దీన్ టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో కీలకంగా పనిచేస్తున్నారు. ఆయన ఎంపిక పట్ల మండలాని కి చెందిన పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

### రాజీవ్‌గాంధీ జయంతిని జయప్రదం చేయాలి

**మోతె :** మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించే మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉదయం 10 గంటల వరకు మండల కేంద్రానికి చేరుకోవాలని ఆయన కోరారు.

### విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



**మునగాల :** నర్సింహులగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 79మంది విద్యార్థులకు శనివారం ప్రభుత్వం నుంచి మంజూరైన యూనిఫాంలను ప్రధానోపాధ్యాయురాలు బి.లక్ష్మి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ పి.ముత్తయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మొక్కలు నాటిన విద్యార్థులు



**మునగాల :** మండలంలోని పాత ముకుందాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం విద్యార్థులు పలు రకాల మొక్కలను నాటినట్లు ప్రధానోపాధ్యాయుడు ఎస్.రంగారావు తెలిపారు. వాటిని వాళ్లే సంరక్షించేంలా బాధ్యత తీసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



డంప్‌యార్డు నిర్మాణానికి తీసిన గుంత

## డంప్ యార్డుల నిర్మాణం ఏదీ..?

**మోతె :** గ్రామాల పరిశుభ్రంగా ఉంచేందుకు ఉపాధి హామీ పథకంలో ప్రతి గ్రామంలో చెత్త డంపింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన అధికారులు ప్రజాప్రతినిధులు వాటి నిర్మాణం మాత్రం మరిచారు. దీంతో గ్రామాల్లో రోడ్ల వెంట ఎక్కడపడితే అక్కడే చెత్త దర్శమిస్తోంది.

# ఉల్లాసంగా.. ఉత్సాహంగా..



అధ్యాపకులకు మొక్కలు బహూకరించిన విద్యార్థులు



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

**కోదాడ :** కోదాడలోని కిట్స్ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ సీనియర్ విద్యార్థులు 'ఫ్రెషర్స్‌డే' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు అధ్యాపకులకు మొక్కలను బహూకరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగార్జునరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులు హేయం

**కోదాడ :** నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై వార్తను టెలికాస్ట్ చేసిన టీవీ జిల్లా ప్రతినిధి వెంకట్‌రెడ్డిపై మున్సిపల్ వైస్‌చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి శుక్రవారం దాడి చేయడాన్ని ఖండిస్తూ శనివారం కోదాడలో జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటున్న జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్యని అన్నారు. దీనికి బాధ్యుడైన శ్రీనివాసరెడ్డిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్డీఓ కార్యాలయ డీఏఓ బాసిత్ అలీకి వినతిపత్రం అంజేశారు. ఈ కార్యక్రమంలో నారపురాజు హరికిషన్, అక్కిరాజు సంపత్, హరినాద్, రవి, శ్రీను, రమేష్, కోట రాంబాబు, రఘు, గణేష్, లక్ష్మణ్, పూర్ణ, గాంధీ, ఇమ్రాన్, సునీల్, ఉపేందర్, పవన్, కిట్టు, సురేష్, నజీర్, శ్రీకాంత్, నాగరాజు, వీరబాబు, సత్యరాజ్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

### విమోచన దినాన్ని నిర్వహించాలి

**మునగాల :** సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మండల ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ ఎల్.భద్రయ్యను కలిసి వారు వినతిపత్రం అందజేశారు. తమ విన్నపాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. అనంతరం జిల్లా ఉత్తమ అధికారిగా ఎంపికైన తహసీల్దార్‌ను సన్మానించారు. ఆయన ప్రజలకు అందిస్తున్న విశిష్ట సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, బీసీ సెల్ మండల కన్వీనర్ తన్నీరు నారాయణ, నాయకులు దొంగరి సైదయ్య పాల్గొన్నారు.



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు



## Zone Guide

### ఆటో యూనియన్ కార్యవర్గం ఎన్నిక

**నడిగూడెం :** మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటరులో శనివారం ఆటో యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాణాల వీరబాబు, ప్రధాన కార్యదర్శిగా షేక్ రఫీ, కార్యవర్గ సభ్యులుగా చల్లా లక్ష్మయ్య, భిక్షం, నాగేందర్, దుర్గారావు, జాని, మంగయ్య, యల్లయ్య, రామారావు తదితరులను ఎన్నుకున్నారు.

### బొడ్రాయి ప్రతిష్ఠ ఆర్థిక కమిటీ ఎన్నిక

**కోదాడ :** కోదాడ పట్టణంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠ కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పట్టణ ముత్యాలమ్మ కమిటీ, రైతుసంఘం కమిటీలు కోరాయి. శనివారం కోదాడలో జరిగిన సమావేశంలో నూతన ఆర్థిక కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగుబండి లక్ష్మయ్య, కోశాధికారిగా మేళ్లచెరువు కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా చింతలపాటి సైదయ్య, కార్యవర్గ సభ్యులుగా కోట వెంకటేశ్వరరావు, వటివేళ్ల రవీందర్‌రెడ్డి, వేముల రాముడు, సంకర నాగయ్య, గంధం రంగయ్య, ఆలేటి సత్యనారాయణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేదపండితులను సంప్రదించిన విగ్రహ ప్రతిష్ఠ తేదీలను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాగుబండి రంగా, రంగనాథ్, ఆవుల రామారావు, సుంకర సత్యనారాయణ, సట్టు నాగేశ్వరరావు, పైయిడిమర్రి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### నేటినుంచి పశువైద్యశిబిరాలు

**చిలుకూరు :** పల్లెపల్లెన పశువైద్య శిబిరం ఆదివారం చిలుకూరు మండలంలో ప్రారంభమవుతుందని రామాపురం పశువైద్యాధికారి పెంటయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు .

## ఇంటర్వ్యూ



పేరు : వెంకటేశ్వర్లు
అంశం : విద్యుత్ సమస్యలు
హోదా : విద్యుత్ డీఈ

**కోదాడ:**

**ప్రశ్న :** విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరింగ్ సెంటర్ వద్ద దిగుమతి, ఎగుమతి చార్జీలు తీసుకుంటున్నారనే విమర్శలు వస్తున్నా..?

**జవాబు :** రైతులు ఎటువంటి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు. డబ్బులు అడిగితే మాకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. వెంటనే వారిపై చర్యలు తీసుకుంటాం.

**ప్రశ్న :** తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచితంగా వైరు, మీటరు ఇస్తున్నారా?

**జవాబు :** ఇస్తున్నాం. తెల్లరేషన్ కార్డుదారులు రూ.125 డీడీ చెల్లించి ఏ ఫారం నింపి పంచాయతీ కార్యదర్శితో సంతకం చేయించాలి. దరఖాస్తు, ఆధార్‌కార్డు జిరాక్స్ ఇస్తే వెంటనే మంజూరు చేస్తాం.

**ప్రశ్న :** గ్రామాల్లో ఇటీవల లూజ్‌లైన్లు, విరిగిన స్తంభాలను మార్చడం లేదనే విమర్శలున్నాయి ?

**జవాబు :** నిర్దిష్టంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం. అవసరమైన చోట వెంటనే మార్చుతున్నాం.

**ప్రశ్న :** విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరు కోసం సిబ్బంది రైతుల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి?

**జవాబు :** రైతులు డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు. డీడీ కట్టిన తరువాత సీనియారిటీ ప్రకారం ట్రాన్స్‌ఫార్మర్లు ఇస్తాం.



తిరుమలగిరి : తిరుమలగిరి మండలం అనంతారంలోని మోడల్ పాఠశాల ఎదుట కొద్దిపాటి వర్షానికే చిత్తడిగా మారుతోంది. విద్యార్థులు బురదలోనే వెళ్లాల్సి వస్తోంది. అధికారులు స్పందించి మొరం పోయించాలని విద్యార్థులు కోరుతున్నారు.

**ఫొటో పంపిన వారు : వెంకన్న, అనంతారం**

## వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

**మా ఫోన్ నంబర్ : 9010009974**

# అక్రమ ప్లాట్లకు అదుపేది..?

మద్దిరాల : మండల కేంద్రంలో రోజురోజుకూ అక్రమ వెంచర్లు పెరిగిపోతున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనుమతులు లేకుండా ప్లాట్లు ఏర్పాటు చేసి అమాయకులను మోసం చేస్తున్నారు. భూ వ్యాపారుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నా అధికారులు మాత్రం చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. సూర్యాపేటలో ఉన్న ధరలకంటే కూడా ఎక్కవగా అమ్ముతున్నట్లు సమాచారం. అనుమతులు లేకుండా వేసిన వెంచర్లను కొందరు అమాయక ప్రజలు అధిక ధరలు పెట్టి కొంటున్నారు. తీరా విషయం తెలిశాక ఆందోళన చెందుతున్నారు. అధికారులు రియల్ వ్యాపారుల ఆగడాలను అదుపుచేయాలని బాధితులు కోరుతున్నారు.






అనుమతి లేకుండా వేసిన వెంచర్లు

**గతంలోనే అధికారులకు తెలిపాం**



మండల కేంద్రంలో అక్రమంగా మెలుస్తున్న వెంచర్లపై గతంలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అధికారులు స్పందించి ప్లాట్లలో ఉన్న రాళ్లను తొలగించారు. కానీ భూ వ్యాపారులు అధికారులు తీసిన రాళ్లను తిరిగి పాతారు. **- బీసు వీరన్న, కుక్కడం**

**అధికారులు పట్టించుకోవాలి**



మండల పరిధిలోని రెడ్డిగూడెం బస్టాండ్‌కు సమీపంలో వేస్తున్న వెంచర్ గురించి అధికారులకు ఎన్నోసార్లు తెలిపాం. అయినా ఎవరూ స్పందించలేదు. అధికారులు స్పందించి అనుమతి లేకుండా ప్లాట్లు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. **- బర్పటి ఉపేందర్, రెడ్డిగూడెం**

## న్యూస్ బాక్స్

### మొక్కలు పెంచాలి



మొక్క నాటుతున్న సీడీపీఓ వెంకటరమణ

అర్వపల్లి : ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో మొక్కలు పెంచాలని తుంగతుర్తి సీడీపీఓ వెంకటరమణ కోరారు. శనివారం వేల్పుచర్ల అంగన్‌వాడీ కేంద్రంలో మొక్కలు నాటారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో వరుసగా రెండు రోజుల పాటు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఖమ్మంపాటి ధనలక్ష్మి, హెచ్ఎం ఎం. ఆనంద, ఆయా సుశీల పాల్గొన్నారు.

### విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలి



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

తిరుమలగిరి : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జానయ్య కోరారు. అనంతరం మోడల్ స్కూల్‌లో శనివారం ఇంటర్ విద్యార్థులకు వెల్‌కమ్ పార్టీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైందని అన్నారు. విద్యార్థులు మంచిగా చదివి ఉజ్వల భవిష్యత్తును ఏర్పరచుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలరాజు పాల్గొన్నారు.

# 'ఆదర్శం' చేసేందుకు కృషి



అధికారులతో మాట్లాడుతున్న తహసీల్దార్

నాగారం : నాగారం మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ కృషి చేస్తోందని స్థానిక తహసీల్దార్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని ఆయా శాఖల అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. సమగ్ర గ్రామీణ అభివృద్ధి పథకంలో భాగంగా నాగారం మండలాన్ని ఎన్ఐఆర్‌డీ సంస్థ ఎంపికచేసినట్లు తెలిపారు. మండలంలో ఉన్న సాక్ర్యాలు, సమస్యలు, వ్యవసాయ, ఆర్థిక, విద్య, వైద్య, తాగు, సాగునీరు, జీవనోపాధి స్థితిగతులపై అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శిరీష, హరితహారం ప్రత్యేక అధికారి రాంపతి, ఎంఈఓ బిలునాయక్, ఏఓ రూస్సీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ మహేష్, పీఆర్ ఏఈఈ నవీన్, ఏపీఎం మైసయ్య, సుజాతమ్మ పాల్గొన్నారు.

# రెండువేల మరుగుదొడ్లు నిర్మించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మనీషా

అర్వపల్లి : స్వచ్ఛభారత్ మిషన్ కింద గాంధీ జయంతి నాటికి మండలంలో 2వేల మరుగుదొడ్లు నిర్మించాలని ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్ సంబంధిత అధికారులను కోరారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్ల నిర్మాణంపై సర్పంచ్‌లు, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.12వేలు చెల్లించనున్నట్లు చెప్పారు. నిర్మాణం మొదలు కాగానే రూ.6వేలు, పూర్తయ్యాక మిగిలిన రూ.6వేలు చెల్లిస్తామని తెలిపారు. ఉమ్మడి మండలంలో 3390 మరుగుదొడ్ల నిర్మాణం జరగాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి. శిరీష, ఏపీఓ గుండు వెంకన్న, సర్పంచ్‌లు వల్లపు గంగయ్య, బెల్లి సైదులు, ఏఈఈలు అశోక్, నవీన్ పాల్గొన్నారు.

## లోకల్ వాయిస్

### బాట ఏర్పాటు చేయాలి

నాగారం : మామిడిపల్లి ఆవాసం కొత్తతండాకు దారిలేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. మాకు ఏ అవసరం వచ్చినా



పంటపొలాల నుంచి నడవాల్సిందే. పంటపొలాల మధ్య నుంచి నడవాలంటే నిత్యం విషపురుగులు తిరుగుతుంటాయి. పిల్లలు బడికి వెళ్తుంటారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుంతోనని భయపడుతున్నాం.

*- జాటోతు శ్రీను, కొత్త తండా*

### మురుగు కాల్వలు నిర్మించాలి

నాగారం : గ్రామంలో డ్రైయినేజీ వ్యవస్థలేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఇటీవల కురుస్తున్న వర్షాలకు మురుగునీరు, వర్షపునీరు ఇళ్లల్లోకి ప్రవహిస్తూ దుర్వా



సన వస్తోంది. వీధుల్లో మురుగునీరు నిల్వ ఉండడంతో దోమల బెడద ఎక్కువైంది. అధికారులు స్పందించి గ్రామంలో మురుగు కాల్వలను నిర్మించాలి.

*- చిప్పలపల్లి సైదులు, లక్ష్మాపురం*


మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో


### ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లులేని నిరుపేదలకు వెంటనే ఇళ్లస్థలాలు పంపిణీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నాగారం మండలంలోని మామిడిపల్లిలో పేదలకు ఇళ్లస్థలాలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం 7 ఎకరాల స్థలం కొనుగోలు చేసిందని అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఆ స్థలాన్ని పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. ఇళ్లలేని నిరుపేదలకు ప్రభుత్వమే ఇళ్లస్థలాలు ఇచ్చి, ఇళ్లు కట్టించాలని డిమాండ్ చేశారు. మొల్కపురి మహేష్, భిక్షం, అంజయ్య, మొల్కపురి వీరయ్య, పడిశాల శ్రీను, పామకుంట్ల రాములు, నిర్మల మారయ్య, పడిశాల వీరయ్య పాల్గొన్నారు.



## న్యూస్ బాక్స్

### ఇసుక డంప్ సీజ్



అక్రమంగా నిల్వ ఉన్న ఇసుక డంప్

**నాగారం :** మండల పరిధిలోని వర్ధమానుకోట ఆవాసం పేరబోయినగూడెం గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉన్న 4 ట్రాక్టర్ల ఇసుక డంప్‌ను తహసీల్దార్ చంద్రశేఖర్ శనివారం సీజ్ చేశారు. మూసీనది బిక్కేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలించి పేరబోయినగూడెం గ్రామ శివారు వద్ద డంప్‌చేసి ఉంచడంతో సీజ్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనతో పాటు ఆర్ఐ శ్యాంసుందర్‌రెడ్డి, వీఆర్‌ఓ బాలసైదా, వీఆర్‌ఏ రమేష్ ఉన్నారు.

### 100 మందికి వైద్యపరీక్షలు



వైద్యసేవలందిస్తున్న సిబ్బంది

**అర్వపల్లి :** మండలంలోని కాసర్లపహాడ్, కుంచమర్తి గ్రామాల్లో శనివారం 104 వైద్య సేవలను నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మందికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 104 సేవలను గర్భిణులు, దీర్ఘకాలిక రోగులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ పి. నాగలక్ష్మి, ఎల్‌టీ సమ్మద్, సిబ్బంది అంజలి, నాగరాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### పాత బిల్లులకే దిక్కులేదు

**మద్దిరాల :** మండల పరిధిలోని చందుపట్లలో మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులే దిక్కులేకుండా ఉంటే మరలా ప్రభుత్వం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసినా విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో నిర్మించుకున్న మరుగుదొడ్లకు బిల్లులే రానప్పుడు ఇప్పుడు కొత్తగా ఎలా నిర్మించుకుంటారని ప్రశ్నించారు. వెంటనే పాత బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బొబ్బిలి వెంకన్న, మాజీ ఎంపీటీసీ చామకూరి వెంకన్న, రంగు జగన్, బోనగిరి నర్సయ్య పాల్గొన్నారు.

# రోడ్డుపై నాటేసి నిరసన



తిరుమలగిరిలో రోడ్డు పైనే నాటేస్తున్న మహిళలు

**తిరుమలగిరి :** గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంలోని 1, 2వ వార్డుల్లో వీధులన్నీ బురదమయమవుతున్నాయి. వీధుల్లో మొరం పోయించాలని గ్రామ పంచాయతీ వారికి చెప్పినా పట్టించుకోక పోవడంతో కాలనీవాసులు శనివారం బురదలో వరి నాటి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షా కాలంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉన్నా గ్రామ పంచాయతీ వారు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి కడెం లింగయ్య, కేవీపీఎస్ మండల కార్యదర్శి ఎర్ర గణేష్, నాగరాజు, కె.సోమయ్య, వెంకన్న, ఆకుల సోమక్క, లక్ష్మి పాల్గొన్నారు.

# టీకాలు వినియోగించుకోవాలి



నాగారం : టీకాలు వేస్తున్న వైద్యులు



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో..

**అర్వపల్లి :** తట్టు, రుబెల్లా నివారణకు అందజేస్తున్న ఎంఆర్ టీకాలను 15ఏళ్ల లోపు వారంతా వినియోగించుకోవాలని జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం నాగేశ్వర్‌రావు కోరారు. శనివారం పాఠశాలలో పిల్లలకు ఎంఆర్ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పగిళ్ల సైదులు, డి. యాదగిరి, మధుసూదన్‌రావు, భిక్షం, హెల్త్ సిబ్బంది కుంభం వీరయ్య, పి. శకుంతల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**నాగారం :** తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ తట్టు, రుబెల్లా టీకాలను తప్పక వేయించాలని డాక్టర్ విలియం కేరి అన్నారు. శనివారం వర్ధమానుకోట జెడ్పీహెచ్‌ఎస్‌లో ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అజ్‌మద్, రమేష్, పాష, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, స్టాఫ్‌నర్సు నాగమణి, ఏఎన్‌ఎం శంకరమ్మ, అంగన్‌వాడీటు, ఆశలు, విద్యార్థులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** తట్టు, రుబెల్లా వ్యాధి నివారణ కోసం టీకా తప్పనిసరిగా వేయించాలని సీహెచ్‌ఓ శరణ్‌నాయక్ అన్నారు. శనివారం గుండ్లసింగారంలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల, యడవెల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు 9 నెలల నుంచి 15 సంవత్సరాలు కల్గిన పిల్లలందరికీ విధిగా టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పిల్లల్ని అమ్మినా, కొన్నా శిక్షార్హులే



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

**తిరుమలగిరి :** పిల్లలను అమ్మినా, కొనుగోలు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తిరుమలగిరి తహసీల్దార్ ఎల్లేశం అన్నారు. తిరుమలగిరి మండలం మర్రికుంట తండాకు చెందిన భానోతు కౌసల్య, వాల్య దంపతులకు గతంలో ఇద్దరు కూతుర్లు జన్మించారు. మూడో కాన్పులో కూడా కూతురే జన్మించడంతో అమ్మాయిని సాకలేక అమ్ముదామని ప్రయత్నిస్తుండడాన్ని తెలుసుకున్న మైత స్వచ్ఛంద సంస్థ సభ్యులు స్థానిక తహసీల్దార్, పోలీసులు, వైద్య శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న అధికారులు శనివారం మండల కేంద్రంలోని నర్సింగ్‌హోంలో బానోతు కౌసల్య, మాల్య దంపతులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. పిల్లలను అమ్మబోమని హామీ పత్రం రాయించుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పిల్లలను అమ్మాలని చూస్తే తల్లిదండ్రులపై, కొనుగోలు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ వైద్యాధికారి కోటాచలం, రవి, హెడ్ కానిస్టేబుల్ రవీందర్‌రెడ్డి, మైత స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ పోరెళ్ల లక్ష్మయ్య, అంగన్‌వాడీ టీచర్లు అండాలు, ప్రభుల్లా పాల్గొన్నారు.

## న్యూస్ బాక్స్

### విద్యార్థులకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్, హెచ్‌ఎం

**అర్వపల్లి :** తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు శనివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జీడి వీరస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం.రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు డి. మహేష్, అనురాధ, సైదులు, నాగరాజు, అనిత, శేఖర్, తల్లిదండ్రులు ఊర సంపత్‌కుమార్, వెంకన్న పాల్గొన్నారు.

### ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



ర్యాలీ నిర్వహిస్తున్న ఫొటోగ్రాఫర్లు

**తిరుమలగిరి :** ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని తిరుమలగిరి మండల ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత గ్రామం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వంగూరి యాదగిరి, ఉపాధ్యక్షుడిగా ఎండీ.సారాజ్, కె.నరేష్, ప్రధాన కార్యదర్శిగా సురుగురు శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా బి.గంగాధర్, కోశాధికారిగా లాలూ, ప్రచార కార్యదర్శిగా జి.రమేష్, గౌరవ సలహాదారులుగా కిష్టునాయక్, మల్లేష్, శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు.

## ఇంటర్వ్యూ



దీప్తి ప్రియాంక

అంశం : ఎంఆర్ వ్యాక్సిన్

వైద్యాధికారిణి, తిరుమలగిరి



**తిరుమలగిరి :**

**ప్రశ్న :** ఎంఆర్ టీకాలు ఎప్పటి వరకు వేస్తారు?

**జవాబు :** సెప్టెంబర్–17 వరకు టీకాలు వేస్తాం.

**ప్రశ్న :** ఏ వయస్సు వారు టీకాలను వేయించుకోవాలి?

**జవాబు :** 9 నెలలు నిండిన పిల్లల నుంచి 15ఏళ్ల లోపు వారు వేయించుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, ఆస్పత్రిలో చికిత్స పొందేవారు వేయించుకోవద్దు.

**ప్రశ్న :** ఈ టీకాలు ఎక్కడ వేస్తారు?

**జవాబు :** ప్రతి అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలల్లో, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఈ టీకాలను వేస్తాం.

**ప్రశ్న :** టీకా వేయించకుంటే భవిష్యత్‌లో పిల్లలకు ఏమైన ప్రమాదం ఉందా?

**జవాబు :** ఈ టీకా ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షిస్తుంది. తప్పని సరిగా వేయించుకోవాలి.



## రెండో రోజుకు చేరిన సెర్ప్ ఉద్యోగుల సమ్మె



తాళం వేసి ఉన్న మహిళా సమాఖ్య కార్యాలయం

**తిరుమలగిరి :** సెర్ప్ ఉద్యోగులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని చేస్తున్న సమ్మె శనివారం రెండవ రోజుకు చేరింది. దీంతో మహిళా సమాఖ్య కార్యాలయం బోసిపోయి ఉంది. సమ్మె చేస్తున్న వారిలో ఉపేందర్, లక్ష్మి, మంగ, ప్రియరంజన్, జ్యోతి తదితరులున్నారు.